కర్నూలు । నంద్యాల
వార్త
24, డిసెంబరు 2023 ఆదివారం, పేజీలు 4

# వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు





**మహానంది, డిసెంబరు 23, ప్రభాతవార్త:** ప్రముఖ శైవక్షేత్రమైన మహానంది క్షేత్రంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ వేదపండితులు రవిశంకర్ అవధాని ప్రత్యేకపూజా కార్య క్రమాలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ కొమ్మా మహేశ్వర్‌రెడ్డి, ఇఈఓ చంద్రశేఖర్‌రెడ్డిల అధ్వ ర్యంలో వైకుంఠ ఏకాదశి పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా సుమారు 250 కేజీల సుగంధపువ్వులతో పుష్పార్చన నిర్వహించారు. ఉత్తర ద్వారంలో ధనుర్మాసపూజ నిర్వహించారు. ఉత్తరద్వారంలో శ్రీకృష్ణ అవతారంలో కోదండ రామస్వామివారి ఉత్సవమూర్తులను ఏర్పాటు గావించారు. కృష్ణావతారంలో ప్రదక్షణగా స్వామివారు ఉత్తరద్వారానికి వచ్చేశారు. ఈపుష్పార్చన కార్యక్రమానికి దాతగా ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి రామపుల్లమ్మ దంపతుల సహకారంతో నిర్వహించినట్లు ఆలయ అధికారులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివార్లను దర్శించుకున్నారు.

## అన్నదాతల ఆవేదన వైసిపి ప్రభుత్వానికి పట్టదా..!

:- తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

:- ప్రభుత్వ కార్యాలయాలకు తాళాలు వేసి ప్రధాన రహదారిపై బైఠాయించిన అఖిలపక్షం నేతలు



**తుగ్గలి,డిసెంబరు 23,ప్రభాతవార్త :** తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని అఖిలపక్ష నేతలు,సిపిఐ పార్టీ నాయకులు నబీరసూల్,మండల అధ్యక్షుడు సుల్తాన్,జిల్లా సమితి సభ్యుడు రోల్లపాడు వెంకటేష్,సిపిఎం శ్రీరాములు,కొండారెడ్డి,టిడిపి పత్తికొండ నియోజకవర్గ ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు,మాజీ జడ్పిటిసి బత్తిన వెంకట్రాముడు,మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు,ఉపాధ్యక్షుడు వెంకటరాముడు,మనోహర్ చౌదరి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బోయ క్రాంతి నాయుడు,జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ సిజి రాజశేఖర్,బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ రంజిత్ కర్నితో పాటు మరిన్ని అనుబంధ సంఘాల నాయకులు ప్రభుత్వ కార్యాలయాలకు తాళాలు వేసి ప్రధాన రహదారిపై బైఠాయించి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా వారు సచివాలయ వ్యవసాయ విస్తీర్ణ కార్యాలయంం నుండి ర్యాలీగా బయలుదేరి తహశీల్దార్,ఎంపిడిఓ కార్యాలయాలతో పాటు మరిన్ని ప్రభుత్వ కార్యాలయాలకు తాళాలు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి రైతుల గోడు పట్టదని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో రైతుల ఉసురు కొట్టుకుంటుందన్నారు. 2లో

## కన్నులపండువగా శ్రీ మద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి

# కళ్యాణమహోత్సవం

- మహోత్సవానికి వేలాదిగా తరలివచ్చిన భక్తజనం
- గోవిందనామస్మరణతో మారుమోగిన ఆలయ పరిసరాలు
- హోరాహోరీగా కబడ్డీ,బండ లాగుడు పోటీలు





**బేతంచెర్ల,డిసెంబర్23,ప్రభాతవార్త:** ఎర్రమల కొండల్లోని ప్రకృతి సౌందర్యాల మధ్య మద్దిలేరు సమీపాన కొలువైన శ్రీ మద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి భూదేవి,శ్రీదేవి సమేత కళ్యాణ మహోత్సవం శనివారం కన్నులపండువగా జరిగింది.ఈనెల 21వ తేది నుండి ప్రారంభమైన ముక్కోటి ఏకాదశి మహోత్సవంలో భాగంగా శనివారం తెల్లవారుజామున దేవేరులకు ప్రత్యేక అభిషేకాలు,పూజలు నిర్వహించారు.అనంతరం 4గంటల నుండి స్వామివారి ఉత్తరద్వార దర్శనానికి భక్తులకు అవకాశం కల్పించారు.రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని తరించిపోయారు.అనంతరం వేదపండితులు,ప్రధాన అర్చకులు ప్రత్యేక అర్చక బృందం ఆధ్వర్యంలో ఈవో పాండురంగారెడ్డి, ఆలయ చైర్మన్ బి.సీతారామచంద్రుడు,ధర్మకర్తలు ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన కళ్యాణ మండపం వద్దకు మంగళవాయిద్యాలు,వివిధ సాంస్కృతిక కార్యక్రమాల మధ్య గోవిందనామ స్మరణతో మండపానికి చేరుకోవడం జరిగింది.అనంతరం అర్చక స్వాములు స్వామివారి కళ్యాణంలో భాగంగా ఉత్సవమూర్తులతో అర్చకులు నందికోల సేవ నిర్వహించారు.అనంతరం వేదిక పై స్వామివారి కళ్యాణాన్ని లోకకళ్యాణార్థం వేదపండితులు నిర్వహించడం జరిగింది.కళ్యాణ తంతును అత్యంత భక్తిశ్రద్దల నడుమ భక్తులు వీక్షించి తన్మయత్వం చెందారు.

2లో



## అహోబిలంలో వైభవంగా

# వైకుంఠ ఏకాదశి



**ఆళ్లగడ్డ, డిసెంబరు 23, ప్రభాతవార్త:** ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం క్షేత్రంలో తెల్లవారుజాము నుండి అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనార్థం వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పోటెత్తారు. శనివారం తెల్లవారుజాము 2 గంటల నుండి వేదపండితులు స్వామివారికి ధనుర్మాసపూజలు నిర్వహించి 4 గంటలకు భక్తులకు వైకుంఠ ద్వారాదర్శనం కల్పించారు. ప్రత్యేక అలంకరణలో స్వామివారిని భక్తులు దర్శించుకొని తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం గరుడ సేవ, సాయంత్రం నవకలశపూర్వక పంచామృంతాభిషేకం నిర్వహించారు. భక్తుల నామస్మరణతో అహోబిల క్షేత్రం మారుమోగింది. చేరివచ్చిన భక్తులకు దేవస్థానం వారు అన్నివసతులు కల్పించారు.



## టిడిపి నాయకుల చౌకబారు ప్రచారాలు ఆపండి - ఎమ్మెల్యే శిల్పా



**వెలుగోడు,డిసెంబర్ 23,ప్రభాతవార్త:** పట్టణ మరకస్ మసీదు పునర్నిర్మాణం కోసం ప్రభుత్వం నుండి రూ.2.20 కోట్లు మంజూరు చేయించడం జరిగిందని అందులో భాగంగా నిర్మాణానికి సంభధించిన బిల్లులను ఆర్థిక శాఖకు పంపించడం జరిగిందని దీనిపై టిడిపి నాయకులు చేస్తున్న చౌకబారు ప్రచారాలు ఆపాలని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు వెలుగోడు పట్టణ మర్కస్ మసీదు నిర్మాణం కోసం ప్రభుత్వం నుండి రూ.2 కోట్ల 20లక్షలు మంజూరు చేయించామని పనులకు సంభధించిన రూ.70లక్షల బిల్లులను ఫైనాన్స్ క్లియరెన్స్ కోసం ప్రభుత్వానికి పంపపించడం జరిగిందని ఒక 20 రోజులలో వస్తాయన్నారు. మసీదు నిర్మాణం పనులు ఆగకుండా ఉండేందుకు తాను రూ.30 నుండి 40లక్షల వరకు ఇవ్వడానికి సిద్దంగా ఉన్నానని వాటిని బిల్లులు మంజూరు అయిన తరువాత ఇచ్చిన డబ్బును తీసుకుంటానని, ఒక వేళ బిల్లులు రాకపోతే ఇచ్చిన లెక్కను వదులు కోవడానికి సిద్దంగా తాను సిద్దంగా ఉన్నానని అమౌంట్ ఇచ్చేందుకు నేను సిద్దంగా ఉన్నానని ఎమ్మెల్యే తెలిపారు. ఎప్పుడైన నిర్మాణం పనులు చేపట్టాలన్నా వాటి అంచనాలను ప్రభుత్వ అధికారులతో తయారు చేయించి ప్రభుత్వానికి పంపడం ఆనవాయితీ, మంజూరు అయిన తరువాత గుత్తేదారులు పనులు చేయడం జరుగుతుందన్నారు. చేసిన పనులకు ఎం.బుక్ రికార్డు చేసి ఆర్థిక శాఖకు పంపితే అవి మంజూరు కావడం అందరికి తెలిసిన విషయమే అన్నారు. అనవసరంగా వైసిపి పై బురద చల్లడానికి ప్రతిపక్షాలకు తగదని, తాను చెప్పిన మాటకు కట్టుబడి ఉండి చెప్పిన పనులు పూర్తి చేయడం నా అలవాటని, ఇప్పటికే రోఖియాభి దర్గా, షాదిఖానా బిల్లు రాకపోయిన తాను పొంత నిధులతో చేపడుతున్నట్లుగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమావేశంలో సర్పంచ్ వేల్పుల జైపాల్, ఎం.పి.పి.లాలం రమేష్, జిల్లా కో-ఆప్షన్‌మెంబర్ సయ్యద్‌సులేమాన్, వైకాపా మండల అధ్యక్షులు అంబాల ప్రభాకర్‌రెడ్డి, దేశం తిరుపంరెడ్డి, ఇలియాస్‌ఖాన్, ఖాదర్‌వలి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రాలయంలో ఘనంగా

# వైకుంఠ ఏకాదశి వేడుకలు

**మంత్రాలయం,డిసెంబర్ 23,ప్రభాతవార్త:**

ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ వేడకలు నిర్వహించారు.మంత్రాలయంలోని పాతూరులో వెలసిన శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఈ వేడుకలను నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా శ్రీ వె ంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకం, మహ మంగళారతి తదితర పూజలు చేశారు.ఈ సందర్భంగా పీఠాధిపతి వైకుంఠ ద్వారాన్ని ప్రారంభించారు.అనంతరం భక్తులకు అనుగ్రహ సందేశం ఇచ్చారు.వైకుంఠ ఏకాదశి విశిష్టతను భక్తులకు తెలియజేశారు.ఈ వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనంతరం తరలివచ్చిన భక్తులను ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.



# శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహోత్సవాలు

శ్రీవెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహోత్సవాల ఆహ్వానపత్రికను అవిష్కరిస్తున్న టీజీ వెంకటేష్



**కర్నూలు విద్య, డిసెంబరు 23, ప్రభాతవార్త:** నగరంలోని సంకల్‌బాగ్‌లో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం లో ఫిబ్రవరి 10వ తేది నుంచి 20వ తేది వరకు జరగనున్న శ్రీవెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహోత్సవాల ఆహ్వానపత్రికను రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ దంపతులు అవిష్కరించారు. ఈకార్యక్రమంలో కర్నూలు నగర బ్రహ్మణ సంఘం ప్రతినిధులు కల్లె చంద్రశేఖర్ శర్మ, మనోహర్‌రావు, సందేశ్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ప్రతిసంవత్సరం శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహోత్సవాల ను ఘనంగా నిర్వహించడం అభినందనీయ మని చెప్పారు. ప్రతిసంవత్సరం జరిగే స్వామి వారి బ్రహోత్సవాల ధ్వజారోహణం, చివరి రోజు జరిగే చక్రస్నానం రోజు ఆలయంపై గరుడ పక్షులు ప్రదక్షణలు చేయడం ఈస్థల మహత్యాన్ని తెలుపుతుందని వివరించారు. ఇది 18 సంవత్సరాలుగా జరుగుతున్న అరుదైన ఘటన గా ఆయన వివరించారు. స్వామివారికి చివరి రోజు జరిగే చక్రస్నానం సందర్భంగా స్నానం చేయించిన సమయంలో విగ్రహం బరువుగా మారిపోతుందని, చక్రస్నానం అనంతరం మళ్లి తెలికగా మారడం ఇక్కడి పవిత్రకు ప్రాధాన్యతను తెలియజేస్తుందన్నారు. ఫిబ్రవరి 10 నుంచి 20 వరక జరిగే స్వామివారి బ్రహోత్సవాల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. అంతకు ముందు వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో టీజీ వెంకటేష్ దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. ఏకాదశి వేడుకల్లో పాల్గొన్న టీజీ దంపతులను

## ఓటమి భయంతోనే ఎమ్మెల్యేల సీట్లు మార్పు

- రాష్ట్రం బాగుపడాలంటే టిడిపి అధికారంలోకి రావాలి
- మాజీ మంత్రి భూమా అఖీల ప్రియ



**ఆళ్లగడ్డ, డిసెంబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో ఎక్కడాచూసిన అవినీతి అక్రమాలు, దౌర్జన్యాలు జరుగుతున్నాయని రాష్ట్రం బాగుపడాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని మాజీ మంత్రి భూమా అఖీలప్రియ పేర్కొన్నారు. శనివారం స్థానిక తమ నివాస కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ వైసీపీ పాలనలో అభివృద్ధి లేకపోగ అన్నివిధాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించేందుకు అండగా నేనున్నాను అనే ఉద్దేశ్యంతో యువనాయకులు నారా లోకేష్ యువగళం పాదయాత్ర ప్రారంభించారన్నారు. ఈపాదయాత్రను అపడానికి రాష్ట్ర ప్రభుత్వం చాల ప్రయత్నాలు చేసిందని కొత్త కొత్త జీఓలు తెచ్చి పాదయాత్రను ఆపాలని చూశారన్నారు. కానీ అనుకోనని స్థాయిలో ప్రజా సమస్యలు తెలుసుకుంటూ పాదయాత్ర పూర్తిచేయడం జరిగిందన్నారు. యువగళం విజయోత్సవ సభకు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, యువనాయకులు లోకేష్‌లకు తోడుగా మేమున్నామని సుమారు 6 లక్షల మంది రావడం హర్షణీయమన్నారు. విజయయోత్సవ సభను చూసి వైసీపీ నాయకుల గుండెల్లో గుబులు పుట్టిందన్నారు. ఓటమి భయంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సుమారు 70 మంది ఎమ్మెల్యేల సీట్లు మార్పుచేస్తున్నారన్నారు. ఎమ్మెల్యేల మార్పు వల్ల రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదని స్పష్టం అయిందన్నారు. ఈరోజు రైతుల జాతీయ దినోత్సవమని రైతుల గురించి పట్టించుకునే నాథుడు లేదన్నారు. ఆళ్లగడ్డ పరిధిలోని చందలూరు, మందలూరులకు సాగునీరు అందకుండా ఎరుగుడి దిన్నెలో స్వయాన ఎమ్మెల్యే బంధువులే అడ్డగించి చెరువులు నింపుకొని చేపలు వదులుకుంటున్నారని ఆరోపించారు. క్రింది మూడు గ్రామాలకు డబ్బులిస్తేనే సాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే బంధువులు అనడం సిగ్గుచేటన్నారు. ఆళ్లగడ్డలో వైసీపీ నాయకుల దౌర్జన్యాలు ఎక్కువయ్యాయని ఈమధ్యనే కులం పేరుతో ఒక వ్యాపారస్థున్ని బెదిరించిన విషయం అందరికి తెలుసన్నారు. వారికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పేరోజులు దగ్గరపడ్డాయని గుర్తుంచుకోవాలన్నారు. ఆళ్లగడ్డ నుండి అమరావతి వరకు ప్రజా సమస్యలు తీర్చేవారిని ఆదరించాలని రాష్ట్రంలో అన్ని ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలు తెలుగుదేశం పార్టీకే అందించాలని ఆమె కోరారు.

## ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేలా చర్యలు

- ఇంచార్జీ కలెక్టరు నారపురెడ్డి మౌర్యా

**కర్నూలు న్యూసిటి, డిసెంబరు 23, ప్రభాతవార్త:**

జిల్లాలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టరు నారపురెడ్డి మౌర్య సంబంధిత అధికారులను అదేశించారు. శనివారం ఔట్‌డోర్ స్టేడియంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన యోగ కార్యక్రమంలో ఇంచార్జీ కలెక్టరు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఇంచార్జీ కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను అదేశించారు. ఈనెల 26వ తేది నుండ ప్రారంభం కానున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించడం కొరకు ఈనెల 22 నుండి 24 వరకు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా 22 టెన్నికాయిట్, శనివారం యోగ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. 24వ తేది 3కె మారథాన్ కార్యక్రమం నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. యోగ కార్యక్రమంలో జాతీయస్థాయిలో పేరొందిన యోగ సాధకులు, పిఈటిలు అధిక సంఖ్యలో పాల్గొన్నారన్నారు. విద్యార్థులు యోగ అసనాలు ప్రదర్శించి ప్రజలను ఆకట్టుకున్నారు. ఈకార్యక్రమాలు జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలందరు ఈకార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఇంచార్జీ కలెక్టరు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిఈఓ రంగారెడ్డి, జిల్లా స్పోర్ట్స్ అథారిటి అఫీసరు ఎస్ శ్రీనివాసరావు, రాష్ట్ర యోగ సంఘం ప్రధాన కార్యదర్శి యోగచార్య అవినాష్‌శెట్టి యోగ సాధకులు ఇతరులు పాల్గొన్నారు.



## రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

- కమ్మవారిపల్లె పర్యటించిన మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి

**కొలిమిగుండ్ల,డిసెంబర్23,ప్రభాతవార్త:**

కరువు పరిస్థితులతో అల్లాడిపోతున్న రైతాంగాన్ని ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆరోపించారు.శనివారం కొలిమిగుండ్ల మండలంలోని కమ్మవారిపల్లె గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆయన పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామ టీడీపీ నాయకులు రామదాసు,మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు,నరసింహ,ఆదినారాయణ, లక్ష్మీనారాయణ తదితరులు ఆయనకు ఘనస్వాగతం పలికారు.అనంతరం గ్రామంలోని ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాల పై మహిళలకు అవగాహన కల్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారం చేపడితే అన్నదాత పథకం కింద రైంతాగానికి ఏడాదికి రూ.20వేల ఆర్థిక సహాయాన్ని అందించడానికి తెలుగుదేశం పార్టీ నిర్ణయించిందని పేర్కొన్నారు.రైతు భరోసా పేరుతో ప్రస్తుత ప్రభుత్వం రైతులను మోసం చేసిందని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగులకు ఉద్యోగ భృతి చెల్లిస్తామంటూ ఎన్నికల ముందు హామీ ఇచ్చినా వైసీపీ ఎన్నికల అనంతరం నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. భూగర్భ జలాలు అడుగంటి వర్షాలు కురవక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం చేయూతనందించలేదని విమర్శించారు.వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి అండగా నిలవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ముఖ్యంగా టీడీపీ అధికారం చేపడితే మహిళలకు ఉచిత బస్సుప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు మూలే రామేశ్వరరెడ్డి, నంద్యాల రామేశ్వరరెడ్డి,కోటపాడు శివరామిరెడ్డి,ఆయా గ్రామాలకు చెందిన టీడీపీ,జనసేన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇది చాలా అన్యాయం...!

**మిడుతూరు, డిసెంబర్23, ప్రభాతవార్త;** పవిత్ర దినాల్లో దేవాలయాలు అనగానే అలంకారాలకు, సాంప్రదాయానికి పెట్టింది పేరు. శుభకార్యాలకు గానీ పండగ వేళలో గానీ ముందుగా మంగళ తోరణాలు దర్శనమిస్తాయి అంటే మామిడి ఆకులు, మావిడాకులు గుమ్మానికి చూడగానే ఏదో శుభకార్యం జరుగుతుందని సూచన. ముఖ్యంగా పండగ వేళ అది తప్పనిసరి. అంతకంటే ముఖ్యంగా వైష్ణవ దేవాలయాల్లో ముక్కోటి ఏకాదశి, ఎంతో పవిత్రంగా భావించే రోజు. ఈ సందర్భంగా దేవాలయాలకు మంగళ్వరరదంగా కట్టే తోరణాలు మావిడాకులు. దేవాలయాలకు మావిడాకులు కట్టకపోతే ఎంతో వెలితిగా ఉంటుందని పలువురు అంటున్నారు. మండలకేంద్రమైన మిడుతూరులో వెలిసిన చారిత్రాత్మక దేవాలయమైన శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిస్తాడు. అంటే ఈ రోజు ఉత్తర ద్వారం ద్వారా శ్రీదేవిభూదేవి సమేత శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామిని దర్శించుకుంటే వైకుంఠ ద్వారంలో నడిచినంత పుణ్యమని, అందుకే ఈరోజు ఆ ద్వారానికి అంత ప్రత్యేకత ఉంది. ఇలాంటి ఎన్నో ప్రత్యేకతలు ఉన్న ముక్కోటి ఏకాదశి రోజు కనీసం దేవాలయానికి మామిడి తోరణాలు కట్టలేక పోవడం శోచనీయం. ఎన్నో దేవాలయాలను తలపై పెట్టుకొని ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎండోమెంట్ అధికారి కనీసం ఇలాంటి రోజైనా పర్యవేక్షణ లోపం కనిపించడం ఇది న్యాయమా అంటూ పలువరు ప్రశ్నిస్తున్నారు. కనీసం ఆ అధికారి ఇక్కడికి రాలేకపోయినా సాంప్రదాయ బద్ధంగా జరిగే కార్యక్రమాలు ఎలాంటి లోపం లేకుండా



చేయాల్సిన బాధ్యత ఉంది కదా అని ఈశ్వర్‌రెడ్డి అనే భక్తుడు ప్రశ్నిస్తున్నాడు. ఇలాంటి పర్యవేక్షణ లోపాన్ని కారణం నీవంటే నీవనే నెపం ఒకరిపై ఒకరు నెట్టుకోవడం కన్నా ఈ బాధ్యత ఎవరికి సంబంధం అనే విషయం గుర్తించే పనిలో నిమగ్నంగాకుండా భవిష్యత్‌లో ఇలాంటి ప్రత్యేకమైన రోజుల్లోనైనా ఇలాంటి పరిసితులు మరోసారి తల ఎత్తకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉందనడంలో ఏమాత్రం తప్పు కాదు.

## కన్నులపండువగా శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి కళ్యాణ మహోత్సవం



(మొదటి పేజీ తరువాయి) గత ఇరవై ఏళ్లుగా ప్రారంభమైన ముక్కోటి ఏకాదశి మహోత్స వాలకు హాజరైన భక్తజనం కంటే ఈ మారు రెట్టింపు జనం రావడంతో ఆలయ పరిసరాలన్ని జనసందోహంగా మారాయి. కళ్యాణతంతు కార్యక్రమంలో డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డి, ఈవో పాండురంగారెడ్డి, చైర్మన్ బి.సీతారామచంద్రుడు, ధర్మకర్తలు పాల్గొనడం జరిగింది. స్వామివారిని, అమ్మ వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. సీఐలు కేశవరెడ్డి, పూలరామకృష్ణ, ప్రీతమ్‌రెడ్డిలతోపాటు పలువురు రాజకీయ నాయకులు, ఉన్నతాధికారులు స్వామివారిని దర్శించుకున్నారు. ముక్కోటి మహోత్స వాల్లో భాగంగా నిర్వహించిన బండలాగుడు పోటీల్లో వృషభరాజములు హోరాహోరీగా పోటీపడ్డాయి. అలాగే కబడ్డీ పందెంలోను వివిధ ప్రాంతాలకు చెందిన జట్లు పాల్గొనడం జరిగింది. విజేతలకు బహుమతులను అందజేశారు. భక్తుల కోసం దేవస్థానం వారు ఉచిత రవాణా సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే నారాయణసేవ కార్యక్రమం నిర్వహించారు.

## అన్నదాతల ఆవేదన వైసిపి ప్రభుత్వానికి పట్టదా..!

(మొదటి పేజీ తరువాయి) తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని అనేక దఫాలుగా ధర్నాలు, రాస్తారోకోలు చేసి రైతులకు అండగా నిలబడినప్పటికీ వైసిపి ప్రభుత్వానికి నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తుందని అన్నారు. తుగ్గలి మండలంలో రైతాంగం అప్పుల ఊబిలో కూరుకుపోయి కడుపు చేత పట్టుకుని పిల్లాపాపలతో సుదూర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన దుస్థితి నెలకొందన్నారు. కనీసం ఉపాధి హామీ పథకం పనులు కూడా గ్రామాల్లో నిర్వహించక రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వ ఉపాధి హామీ నిధులను తన సొంత భవనాలకు వెచ్చిస్తున్నారని దీంతో ఉపాధి హామీ పథకం పనులు కూడా కేంద్రం ఇవ్వడం లేదని మండిపడ్డారు. సిఎం జగన్ చెరువులకు నీరు అందిస్తామని బటన్ నొక్కి కనీసం ఒక్క చెరువు కూడా సక్రమంగా నీటితో నింపలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే పత్తికొండ నియోజకవర్గంలో వైసిపి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి శూన్యమన్నారు. సిఎం జగన్, పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మలు రైతులకు చెబుతున్న కల్లిబొల్లి మాటలను నమ్మే స్థితిలో రైతులెవ్వరూ లేరన్నారు. ఇప్పటికైనా వైసిపి ప్రభుత్వం తక్షణమే తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులకు కరువు సహాయక చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో రైతుల ఉసురు తగిలి కొట్టుకుపోతారని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ పత్తికొండ టౌన్ సిఐ మురళీమోహన్, దేవనకొండ, జొన్నగిరి ఎస్ఐలు భూపాలుడు, రామాంజనేయులు, పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, కాంగ్రెస్, జనసేన, సిపిఐ, సిపిఎం, బిజెపి నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కురువ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**ఆదోనిలీగల్, డిసెంబర్23, ప్రభాతవార్త;** స్థానిక భీరలింగేశ్వరస్వామి ఆలయంలో కర్నూలు జిల్లా కురువ సంఘం 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను కురువ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కురువ సంఘం అధ్యక్షులు కిష్టన్న, ప్రధాన కార్యదర్శి పత్తికొండ శ్రీనివాసులు, ఎం.కె.రంగస్వామి, జిల్లా మాజీ అధ్యక్షులు గడ్డం రామకృష్ణ, అసోసియేట్ అధ్యక్షులు గుడిసె శివన్న, అమిలియో ఆస్పత్రి అధినేత, ప్రముఖ వైద్యులు ప్రసాద్, పంచలింగాల నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో ఐదు లక్షలు జనాభా ఉన్న కురువ కులస్థులు ఆర్థికంగా రాజకీయంగా, విద్యపరంగా ఎదగాలన్నారు. పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని, రాజకీయంగా కూడా ఎదగాలన్నారు. ఆదివారం ఆలూరులో జరిగే కురువ మహాగర్జన సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో జిల్లాలో కురువలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ప్రధాన పార్టీలు మాకు సీట్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శి శ్రీలీల, అనిత, కురువ సంఘం జిల్లా నాయకులు దేవేంద్ర, పాల సుంకన్న, ధనుంజయ, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, తవుడు శ్రీనివాసులు, తిరుపాల్, బాలరాజు, రేమట సర్పంచ్ వెంకన్న, సోమన్న, అల్లబాబు, బీచుపల్లి తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఓ అవినీతిపై సమగ్ర విచారణ జరపండి



**మంత్రాలయం, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** మంత్రాలయం మండల ఎంఈ ఓ మొయినుద్దీన్‌పై సమగ్ర విచారణ జరిపి విధుల నుండి సస్పెండ్ చేయా లని ఆర్‌పిఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ ఆఫ్రిది, ఆర్‌యుఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు రఘునాథ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వీరి ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రాలయం, కోసిగి ఎంఈఓగా విధులు నిర్వహిస్తున్న మొయినుద్దీన్ టిఏఆర్ఎల్, జెవికె నిధులు అక్రమంగా స్వాహా చేశాడన్నారు. జెవికె నిధులపై సిఆర్‌పిలు, హెచ్‌ఎంలు ఎంఈఓను అడగగా వారిని బెదిరించినట్లు తెలిపారు. ఈ విషయాలపై విచారణాధికారిగా డిప్యూటీ డిఈఓను నిమించారు. అయితే వీరిని కాకుండా సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో సమగ్ర విచారణ జరిపి సస్పెండ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిన్న, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు బహుమతులు అందజేసిన నాయకులు

**మంత్రాలయం, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** క్రిస్మస్ పర్వదినం సందర్భంగా మంత్రాయంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విజయం సాధించిన జట్లకు వైసిపి మండల అధ్యక్షులు భీంరెడ్డి, ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి చేతులమీదుగా శనివారం బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో విన్నర్‌గా పవర్ హిట్టర్స్ జట్టు, బుల్స్ జట్టు రన్నర్‌గా నిలిచాయి. విన్నర్ జట్టుకు రూ.20,116 రన్నర్ జట్టుకు రూ.10,116 నగదుతో పాటు ట్రోఫీలను అందజేశారు. ఈపోటీలు పెట్రోల్ బంక్‌శీను, బొంబాయి శివ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భీమయ్య, ఎస్ఐ వేణుగోపాల్‌రాజు, వికెసి రఘు, జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

**ఆస్పరి, డిసెంబరు 23, ప్రభాతవార్త :** అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య, సిపిఎం మండల నాయకులు బాలకృష్ణ, ఏఐటియుసి మండల కార్యదర్శి కృష్ణమూర్తిలు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ముందు 12వ రోజు అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకురాలు ప్రమీళ, జ్యోతిల అధ్యక్షతన సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అంగన్‌వాడీల సమ్మె 12రోజులుగా నిర్వహిస్తున్నా ఇంతవరకు ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తనట్లుగా వ్యవహరిస్తుందన్నారు. అంగన్‌వాడీల న్యాయమైన కోరికలను తక్షణమే తీర్చాలని, తెలంగాణ ప్రభుత్వం కన్నా రూ.1000లు అదనంగా ఇచ్చి సమాన పనికి సమాన వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని టిడిపి మండల ప్రధాన కార్యదర్శి శేషాద్రినాయుడు, మాజీ మండల కన్వీనర్ శ్రీనివాసగౌడ్‌లు, మాజీ సొసైటీ చైర్మన్ నౌనేపాటిచౌదరి, తొగలగల్లు సర్పంచ్ అంజినేయ, తెలుగు యువత నాయకులు రాజ్‌కుమార్, రవి, గిరి తదితరులు అంగన్‌వాడీలకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, ఏఐటియుసి నాయకులు అంజినేయ, ఉరుకుందప్ప, లక్ష్మన్న, అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ నాయకురాళ్లు విజయలక్ష్మి, విశ్వకుమారి, సరోజమ్మ, రాధమ్మ తదితరులున్నారు.

## నేడు ఆలూరులో జరిగే మహా సింహగర్జనకు భారీగా తరలిరావాలి

**ఆలూరు, డిసెంబరు 23, ప్రభాతవార్త :** ఈ నెల 24వ తేదీన నేడు ఆదివారం ఆలూరులో జరిగే మాదాసి-మాదారి కురువ మహా సింహగర్జనకు భారీగా తరలిరావాలని బళ్లారి మాజీ మేయర్ శశికళ కృష్ణమోహన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం పట్టణంలో వారు విలేకర్లతో మాట్లాడుతూ ఆలూరు కేంద్రంగా కురువ మహా సింహగర్జన సభ రాజకీయలకు అతీతంగా కుల ఐక్యత కొరకు 10సం॥ల తర్వాత జరుగుతుందన్నారు. మాదాసి-మాదారి కురువ, కురువ ఐక్య సంఘాల వేదికగా వేలాదిగా తరలిరావాలన్నారు. కురువలకు ఎమ్మెల్యే, ఎంపి సీట్లు కేటాయించి రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్య క్రమానికి ముఖ్యఅతిథులుగా ఏపి, తెలంగాణ, కర్ణాటక నుంచి రాజ్యసభ సభ్యులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, మంత్రులు భారీ స్థాయిలో పాల్గొంటారని కావున మాదాసి-మాదారి కురువలు భారీ ఎత్తున పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లం జయరాం, రంగన్న, తిమ్మప్ప, పెద్దయ్య, సుంకన్న, సర్పంచ్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రా అవగాహన ర్యాలీ



**చాగలమర్రి, డిసెంబర్23, ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలో ఆడుదాం ఆంధ్రా అవగాహన ర్యాలీ అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి శనివారం పురవీధుల గుండా నిర్వహించారు. ఈ ర్యాలీలో మేజరన్ గ్రామపంచాయతీ సర్పంచ్ తులశమ్మ, తహసీల్దార్ సుభద్రమ్మ, ఎంపిడివో మహబూబ్ దౌలాల ఆధ్వర్యంలో చాగలమర్రిలోని మెయిన్ బజారు, పాతబస్టాండ్, గాంధీ సెంటర్, పెద్ద మకానం మీదుగా బజార్ల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈనెల 26 నుంచి జరిగే ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను విజయవంతం చేయాలని క్రీడాకారులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఈవో నాగమణి, పీడీ దాదాపీర్, పీఈటీ భారతి, మండల ఉపాధ్యక్షులు ముల్లా రఫి, ఎంపిడిసి ఫయాజుద్దీన్, వార్డు సభ్యులు బురానుద్దీన్, పెయింటర్ షరీఫ్, మన్సూర్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## 26 నుండి మున్సిపల్ కార్మికులు నిరవధిక సమ్మె



**నందికొట్కూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** మున్సిపల్ కాంట్రాక్ట్ ఇంజనీరింగ్ మరియు శానిటేషన్ కార్మికులను రెగ్యులర్ చేయాలని కోరుతు ఈ నెల 26 నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెలోకి వెళుతున్నట్లుగా సిఐటియు నాయకులు, కార్మికులు తెలిపారు. శనివారం సమ్మె నోటీసును కమీషనర్ పి.కిషోర్‌కు అందజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు సుప్రీంకోర్టు తీర్పుప ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి, ఆప్కాస్ సిబ్బంది అందరికి రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాట్యుటి, పెన్సన్లు ఇవ్వాలి, ఇంజనీరింగ్ సిబ్బందికి రిస్క్ అలవెన్సులుఅమలు చేయాలని కోరుతు ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 26 నుండి రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మెకు వెళుతున్నట్లుగా సిఐటియు పట్టణ అధ్యక్షులు గోపాలకృష్ణ, పక్కీర్‌సాహెబ్, మున్సిపల్ నాయకులు పట్టణ అధ్యక్ష కార్యదర్శిలు బాస్కర్, నాగేశ్వర్‌రావు, సర్వఖాన్ తెలిపారు.

## కోడుమూరులో ఘనంగా శ్రీ రామానుజన్ జయంతి వేడుకలు

**కోడుమూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** స్థానిక శ్రీనివాస ఉన్నత పాఠశాలల్లో శనివారం గణిత శాస్త్ర వేత్త శ్రీ రామానుజన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా శ్రీరామానుజన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించా రు. అనంతరం పాఠశాలల్లో విద్యార్థులు తయారు చేసిన గణిత నమూనాలను ఇక్కడకు వచ్చిన వక్తలు ఎంతో ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు తాహశీల్దార్ జయ్యన్న, మండల విద్యాధికారి శరబయ్య, లక్ష్మీబాయి, కోడుమూరు ఎస్సై ఎ.పి శ్రీనివాసులు, పాఠశాల డైరెక్టర్లు, అధ్యాపక బృందం కె.లక్ష్మన్న, కె.సురేంద్ర, కె.యి విశ్వనా థ్‌గౌడ్, కె.యి హరిప్రసాద్, బి.రంగన్న, గిడ్డయ్య ఆచారి, ప్రసన్న కుమార్, హిమబిందు, కె.గిరి, నాగమణి, రామలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలలో ఉత్సహం నింపేందుకే ఆడుదాం ఆంధ్ర



**ఆత్మకూరు డిసెంబర్23, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలకు ఉత్సహం నింపేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టానాత్మకంగా ఆడదాం ఆంధ్ర కార్యక్రమంను ప్రారంభించబోతు న్నారని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా, కో ఆప్షన్ సభ్యులు ఎంఎ రషీదులు అన్నారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నుంచి ఆడదాం ఆంధ్ర అనే కార్యక్రమం ర్యాలీని ప్రారంభించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆటలో కబడి, కోకో, క్రికెట్, వాలీబాల్, బ్యాట్మెంటల్ బాల్ ఆడేవారు తమ వివరాలను నమోదు చేసుకోవాలని వివరించారు. వైసిపి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల కోసం ఆడదాం ఆంధ్ర అనే కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ శ్రీనివాసరావు, కౌన్సిలర్లు, సచివాలయ సిబ్బంది, మెప్మా మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## తక్షణ బీమా సహాయం పంపిణీ



**చాగలమర్రి, డిసెంబర్23, ప్రభాత వార్త:** చాగలమర్రి పట్టణంలోని 2వ సచివాలయం 7వ వార్డు పరిధిలోని అక్కమ్మగారి సుబ్బయ్య(48)ఈనెల 22వ తేదిన అనారోగ్యంతో మృతి చెందారు. బాధిత కుటుంబానికి వైఎస్సార్ బీమా తక్షణ సహాయం కింద రూ.10వేలు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తులశమ్మ, ఇన్‌చార్జ్ నాగమణి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ బీమా చేసిన వారు సాధారణంగా మృతి చెందితే లక్ష రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. అందులో భాగంగా తక్షణ ఆర్థిక సహాయంగా రూ.10వేలు మృతుడు భార్య నాగమ్మకు అందజేశామన్నారు. మిగతా మొత్తాన్ని ప్రభుత్వం వారి ఖాతాలో జమ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఫయాజ్, వార్డు సభ్యులు షరీఫ్, మన్సూర్, వెల్ఫేర్ అసిస్టెంట్ బాబు, సచివాలయ కార్యదర్శి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు



**చాగలమర్రి, డిసెంబర్23, ప్రభాతవార్త:** మండల వ్యాప్తంగా పలు ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉదయం నుంచే భక్తులు ఆల యాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని మద్దూరు గ్రామంలో ఉత్తరద్వారం ఉత్తర ముఖంగా స్వయంభుగా వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయం తెల్లవారుజాము నుండే భక్తులతో కిక్కిరిసిపోయింది. మండలం నుండే కాకుండా ఇతర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో అక్కడికి చేరుకుని ఉత్తరద్వారం ద్వారా ప్రసన్న వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అలాగే మాజీ ఎంపి గంగుల ప్రతాప్‌రెడ్డి, భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి, భార్గవ్‌రామ్, ఆళ్లగడ్డ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ భూమా కిశోర్‌రెడ్డిలు మద్దూరు గ్రామానికి చేరుకున్నారు. వీరికి ఆలయ కమిటీ అధ్యక్షులు దస్తగిరి, ఆలయ ఈవో నరసయ్యల ఆధ్వర్యంలో వేదపండితులు కిశోర్‌శర్మ సాయి, అభినయశర్మ సాయిలు ఆహ్వానం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందుకున్నారు. వేదపండితులు మంత్రోచ్చారణల మధ్య వారిని ఘనంగా సన్మానించారు.

## ఘనంగా సెమిక్రిస్మస్ వేడుకలు



**చాగలమర్రి, డిసెంబర్23, ప్రభాతవార్త:** మండలంలోని ముత్యాలపాడు గ్రామ సమీపంలో గల బర్డ్స్ ఉన్నత పాఠశాల నందు కరస్పాండెంట్ పాలరాజారావు ఆధ్వర్యంలో సెమి క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు మానవళిని చీకటి నుంచి వెలుగులోకి నడిపించడానికి నక్షత్రం సూచిస్తుందని తెలిపారు. ఏసుక్రీస్తు యొక్క ప్రాముఖ్యతను పిల్లలకు వివరించి విద్యార్థుల నాటకం ద్వారా క్రిస్మస్ యొక్క సారాంశాన్ని అందరికి వివరించారు. ఈ వేడుకల్లో విద్యార్థులు నిర్వహించిన నృత్యాలు, ఆటలపోటీలు, పలు కార్యక్రమాలు అందరిని ఆకర్షించాయి. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు పాలరాజారావు, హెచ్‌ఎం సింధూరలు, బర్డ్స్ ఒకేషనల్ కాలేజి వైస్ ప్రిన్సిపాల్ కిషోర్‌లు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలేజి అడ్వయిజర్ బాలకృష్ణ, భాస్కర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రగతి హైస్కూలులో సెమి క్రిస్మస్ వేడుకలు

**ఆత్మకూరు డిసెంబర్23, ప్రభాతవార్త:** పాఠశాలలో సెమి క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం వలన విద్యార్థులకు మత వ్యవహారాలు, వివిద మతాల ఆచార సంప్రదాయాలు తెలు స్తాయని పాఠశాల వ్యవస్థాపకులు రాఘవకృష్ణ అన్నారు. శనివారం పట్టణంలోని ప్రగతి హైస్కూలు నందు సెమి క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మత ప్రవక్తల బోధన ద్వారా చిన్నతనం నుండి విద్యార్థిని విద్యార్థులకు ఆయా పండగల విశిష్టతలు, ఆచార సంప్రదాయాలు అలవాటు అవుతాయని పేర్కొన్నారు. విద్యార్థులకు చిన్నతనం నుండి వివిద రకాల సంస్కృతులు సంప్రదాయాలు ఒకరి ద్వారా మరొకరు నేర్చుకోవడం జరుగుతుందని తెలిపారు. వివిద రకాల నృత్య ప్రదర్శనలు నిర్వహించడం జరిగిందని ప్రతి విద్యార్థిలో ఐక్యమత్యం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు శంకుతల, రామారావు, సంజీవయ్య, శ్రీధర్, రామసుబ్బయ్య, మురళి, సహాన,



రమణమ్మ, మేరి, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## గోవిందనామ స్మరణతో మారుమోగిన చెన్నకేశవ స్వామి దేవాలయం



**దేవనకొండ, డిసెంబరు 23, ప్రభాతవార్త**

కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్ నందు కొలువైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం గోవిందనామ స్మరణతో మారుమోగింది. శనివారం వైకుంఠ ఏకాదశి కావడంతో దేవాలయంలో ఉత్తర ద్వార దర్శనం కోసం అశేష జనసమూహం వచ్చి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ చైర్మన్ ఆర్ హనుమంతరెడ్డి మరియు కమిటీ సభ్యుల ఆద్వర్యంలో దర్శన ఏర్పాట్లు చేసి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు విద్యాధర్ స్వామి, టెంపుల్ ఉద్యోగులు సురేష్, కోటకొండ ఆంజనేయ, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు



**బండిఆత్మకూరు, డిసెంబరు 23, ప్రభాతవార్త:** మండలంలో ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి హాజరుకాని అధికారులపై విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి అన్నారు. ఈసందర భ్ంగా ఆయన మాట్లాడుతూ సమావేశానికి అధికారులు ఆలస్యంగా వస్తుండడంపై వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే సమావేశానికి ఎందుకు రాలేకపోయారు, మీకు విధుల పట్ల ఎందుకింత నిర్లక్ష్యంగా ఉన్నారే ప్రజా సమస్యలను మీరేమితీరుస్తారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూ రీసర్వే పనుల్లో చాల తప్పులు తడకలు జరిగాయని రైతుల వద్ద నుంచే వచ్చే సమస్యలను విని వాటిని పరిష్కరించాలని తహశీల్దార్ రవికుమార్‌తో అన్నారు. అనంతరం అయా శాఖల అధికారుల ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ రవికుమార్, ఎంపీడిఓ వాసుదేవ గుప్తా, వైస్ ఎంపీపీ రాగాల వెంకటరమణ, హౌసింగ్ డిఈ సుంకిరెడ్డి, ఆర్ డబ్ల్యుఎఈ లక్ష్మీనరసింహా, వైద్యాధికారి కిరణ్‌కుమార్, ఎంఈఓ మోహన్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ బూరం శివలింగం, సర ్పంచులు రామచంద్రుడు, పెద్దన్న, ఎంపిటిసిలు, పంచాయితీకార్యదర్శులు పాల్గొన్నారు.

## నారాయణ స్కూల్‌లో సపోజ్ క్రిస్మస్ వేడుకలు



**ఆస్పరి, డిసెంబరు 23, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఆస్పరిలోని నారాయణ ప్రైమ్ స్కూల్‌లో సపోజ్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ నరేష్ ఆచారి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో క్రిస్మస్ వేడుకలు 12రోజుల పాటు ఘనంగా జరుపుకుంటారని అందులో భాగంగా నారాయణ ప్రైమ్ స్కూల్‌లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించామన్నారు. యేసుక్రీస్తు జన్మ కథను నాటక రూపంలో నిర్వహించారు. కృష్మాష్ తాతయ్య వేషం వేసుకుని సందడి చేశారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు, స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ దీప్తి, ఉపాధ్యాయులు జ్యోత్స్న, అంజినమ్మ, అంజి, ఈశ్వర్, బాలు, నిజం, రేష్మ, నారాయణ, గంగమ్మ, పద్మావతి, సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా యువనేత కాటసాని శివనామ సింహారెడ్డి జన్మదిన వేడుకలు

**కర్నూలు రూరల్, డిసెంబరు 23, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బి తాండ్రపాడు గ్రామ సమీపంలో ఉన్న విజ్ఞాన పీఠము విశ్వహిందూ పరిషత్ ఆంధ్రప్రదేశ్ సంచాలితము, రక్షిత శిశు మందిరంలో పాణ్యం యువనేత కాటసాని శివ నరసింహారెడ్డి జన్మదినం సందర్భంగా ఇక్కడ విద్యనభ్యసిస్తున్న 100మంది విద్యార్థులకు దుప్పట్లు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువనేత శివ నరసింహారెడ్డి మాట్లాడుతూ విజ్ఞాన పీఠంలో నా జన్మదిన వేడుకలు ఇంతమంది విద్యార్థుల మధ్య జరుపుకోవడం నాకు ఎంతో ఆనందాన్నిచ్చిందన్నారు. నా జన్మదినం సందర్భంగా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వవహించిన వైసిపి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్కిమి హనుమంతరెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అక్కిమి హనుమంతరెడ్డి మాట్లాడుతూ పాణ్యం యువనేత కాటసాని శివ నరసింహారెడ్డి రాబోయే కాలంలో ప్రజాసేవలో అంచలంచెలుగా ఎదగాలన్నారు. 2024ఎన్నికల్లో యువనేత నరసింహారెడ్డి ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలుపొందుతాడని పాణ్యం గడ్డ-కాటసాని అడ్డా అనే మాట వందకు 100శాతం నిజమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, చంద్రమౌళేశ్వర్‌రెడ్డి, కురువ శివ, దుర్గాప్రసాద్, మధు సూదన్‌రెడ్డి, అఖిల్, ఎరుకలి రాజు, మున్నా, ఆచారి, వీరాంజనేయులు, రాధాకృష్ణ, రమేష్‌రెడ్డి, సర్వేర్ రవి తదితరులున్నారు.

## కురువ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**ఆదోనిలీగల్, డిసెంబర్23, ప్రభాతవార్త;** స్థానిక భీరలింగేశ్వరస్వామి ఆలయంలో కర్నూలు జిల్లా కురువ సంఘం 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను కురువ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కురువ సంఘం అధ్యక్షులు కిష్టన్న, ప్రధాన కార్యదర్శి పత్తికొండ శ్రీనివాసులు, ఎం.కె.రంగస్వామి, జిల్లా మాజీ అధ్యక్షులు గడ్డం రామకృష్ణ, అసోసియేట్ అధ్యక్షులు గుడిసె శివన్న, అమిలియో ఆస్పత్రి అధినేత, ప్రముఖ వైద్యులు ప్రసాద్, పంచలింగాల నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో ఐదు లక్షలు జనాభా ఉన్న కురువ కులస్థులు ఆర్థికంగా రాజకీయంగా, విద్యపరంగా ఎదగాలన్నారు. పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని, రాజకీయంగా కూడా ఎదగాలన్నారు. ఆదివారం ఆలూరులో జరిగే కురువ మహాగర్జన సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో జిల్లాలో కురువలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ప్రధాన పార్టీలు మాకు సీట్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శి శ్రీలీల, అనిత, కురువ సంఘం జిల్లా నాయకులు దేవేంద్ర, పాల సుంకన్న, ధనుంజయ, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, తవుడు శ్రీనివాసులు, తిరుపాల్, బాలరాజు, రేమట సర్పంచ్ వెంకన్న, సోమన్న, అల్లబాబు, బీచుపల్లి తదితరులు పాల్గొన్నారు.

## శ్లోకా పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు



**నందికొట్కూరు,డిసెంబర్ 23,ప్రభాతవార్త:** పట్టణంలోని శ్లోకా సి.బి.యస్.ఎస్. పాఠశాలలో ముందస్తుగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల నృత్యప్రదర్శన, క్రిస్మస్ ట్రీ,చిన్నారుల శాంతాక్లాస్ వేషధారణ అందరినీ అలరించాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డైరెక్టర్ సూదిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతు మనమంతా సర్వమత సౌభ్రాతృత్వంతో మెలగాలని, క్రీస్తు భోదనలైన ప్రేమ,శాంతి,కృప, సర్వప్రాణుల పట్ల భూతదయ కలిగిన వారుగా ఉండా లని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్‌రెడ్డి, కరస్పాండెంట్ డా.జె.శ్రీనువా సరెడ్డి, డైరెక్టర్లు శ్రీదేవి, కవితారెడ్డి, ఉపాధ్యాయ బృంధం పాల్గొన్నారు.

## దేవనకొండలో భగవద్గీత



**దేవనకొండ,డిసెంబరు 23,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన దేవనకొండ అయ్యప్పస్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి,భగవద్గీత సారాంశం కోసం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ఉచ్చీరప్ప అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి చాలా మంది హాజరయ్యారు. ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ భగవద్గీత హిందువుల పవిత్రమైన గ్రంథమని దీని ని అందరూ పఠించాలని దాన్ని తెలుసుకోవాలని చెప్పారు. సమరత సేవా ఫౌండేషన్ ధర్మ ప్రచారక్ వీరేష్ మీది విశ్వహిందూ పరిషత్ ధర్మ ప్రసార్ భీమేష్,అలాగే రఘునాథ్‌లు మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి రోజు శ్రీమన్నారాయణ దర్శనం చేయడం ద్వారా మనకు మేలు జరుగుతుందని చెప్పారు. భగవద్గీతలో చెప్పబడినటువంటి కర్మయోగాన్ని,భక్తియోగాన్ని,జ్ఞాన యోగాన్ని అనుసరించాలని చెప్పారు. ఈ సమావేశంలో తెలుగు పండితులు హుసేని,నేలతలమర్రి వీరబ్రహ్మేంద్రస్వామి,పీఠాధిపతి, గంగాచారి రాముడు,వై రామాంజనేయులు,సత్యము,ఎల్లప్ప,వీరభద్ర,బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం-ఆంధ్రా విజయవంతం చేయండి



**నందికొట్కూరు,డిసెంబర్ 23,ప్రభాతవార్త:** జిల్లా ఉన్నతాధికారుల అదేశాల మేరకు ముందస్తుగా ఆడుదాం-ఆంధ్రా క్రీడలకు సంభంధించి పట్టణ మున్సిపల్ కమీషనర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలను శనివారం రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ముందుగా స్తానిక జైకిసాన్ పార్కులో నంద్యాల జిల్లా శాపప్ యోగా కో-ఆర్డినేటర్ శ్రీమతి అంజనీస్వప్న వివిధ పాఠశాలల విద్యార్థులతో మరియు పొదుపు సంఘం మహిళలతో యోగా ఆసనాలు చేయించి దైనందిన జీవితంలో యోగా ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ పి.కిషోర్ మాట్లాడుతు నైపుణ్యం కలిగిన క్రీడాకారులను వెలుగులోకి తీసుకొని రావడమే ఆడుదాం-ఆంధ్రా ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. క్రీడాకారులుగా రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి ఒక్కరు క్రీడలలో తప్పని సరిగా పాల్గొనాలని తెలిపారు. అనంతరం క్రీడా జ్యోతితో మున్సిపల్ కార్యాలయం నుండి పటేల్ కూడలీ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మంజునాథ్‌గౌడ్, టి.పి.ఓ. బాలమద్దయ్య, నంద్యాల,కర్నూలు జిల్లాల శాప్ కో-ఆర్డినేటర్లు శ్రీనాథ్, రవికుమార్, నియోజకవర్గం కో-ఆర్డినేటర్ దోరతి, మండల కో-ఆర్డినేటర్ వీరన్న, ఫిజికల్ డైరెక్టర్లు జెసింత, పద్మలత, సరస్వతి, రాజశేఖర్,వ్యాయామోపాధ్యాయులు రాగన్న, కళ్యాణి పాల్గొన్నారు.

## దేవనకొండలో డెంగ్యూ కేసు నమోదు

**దేవనకొండ,డిసెంబరు 23,ప్రభాతవార్త :** దేవనకొండ గ్రామంలో సచివాలయం-1లో డెంగ్యూ కేసు నమోదు అయినట్లు మెడికల్ ఆఫీసర్ కళ్యాణ్ తెలిపారు. వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి దోమకు సంబంధించిన లార్వా గుర్తించి దోమలు నివారణకు సంబంధించిన మందును పిచికారి చేయించారు. ఇందులో సబ్ యూనిట్ అధికారి సాయిబాబా,సూపర్ వైజర్స్ రంగస్వామి,శ్రీధర్,ఏఎన్ఎంలు,ఆశాలు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రా నమునా పోటీలు నిర్వహించిన అధికారులు



**కొలిమిగుండ్ల,డిసెంబర్23,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఈనెల 26వ తేది నుండి ప్రారంభిస్తున్న ఆడుదాం ఆంధ్రా పోటీలను విజయవంతం చేయడానికి ప్రతిఒక్కరు కృషి చేయాలని ఎంపిడివో సాయికృష్ణ పేర్కొన్నారు.శనివారం మండల కేంద్రమైన కొలిమిగుండ్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఆడుదాం ఆంధ్రా నమునా పోటీలను మండల అధికారులు నిర్వహించారు.ఈ సందర్భంగా యువత పెద్దఎత్తున పోటీల్లో పాల్గొని పలు రకాల క్రీడా పోటీలను నిర్వహించారు.ఆయా గ్రామాల్లోని గ్రామ సచివాలయాల్లో క్రీడా పోటీలకు యువత దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడివో సాయికృష్ణ సూచించారు.ఇప్పటికే క్రీడా పరికరాలను ఆయా గ్రామాల సచివాలయాల్లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.మొత్తం ఐదు రకాల క్రీడలకు సంబంధించి ఒక్కొ రకం క్రీడకు మూడు సెట్లు క్రీడా పరికరాలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.యువత ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను చాటాలని ఎంపిడివో విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ప్రసాదరెడ్డి,పంచాయతీ కార్యదర్శులు భార్గవి,రాఘవరెడ్డి,సచివాలయ ఉద్యోగులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ వ్యవసాయ దినోత్సవం



**నంద్యాల, డిసెంబరు 23, ప్రభాతవార్త ప్రతినిధి:** స్థానిక నడిగడ్డ యందు రాయల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల యందు జాతీయ వ్యవసాయ దినోత్సవం పాఠశాల విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు డా.వి.యాకుబ్, కరస్పాండెంట్ వి ఇషాక్ వలిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు వి యాకుబ్ మాట్లాడుతూ విద్యార్థులు రైతులు పడే కష్టాలను రైతులు పండించే పంటల గురించి విద్యార్థులు వివిధ వేషధారణలతో రైతులు పడే కష్టాల గురించి చాల గొప్పగా వివరించడం జరిగింది.రైతులు దేశానికి వెన్నముక లాంటివారని రైతులకు కూబ భీమా చట్టాలు అయితేనేమి పంటలు దెబ్బతినడం వల్ల రైతులు ఆదాయం కోల్పోకుండా ప్రభుత్వాలు ఆదుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. విద్యార్థులు వివిధ పంటల కూరగాయలు ఆహారపదార్థాలు ప్రదర్శించడం జరిగింది. ఈజాతీయ రైతు దినోత్సవం భారతదేశ ఐదవ ప్రధాని చరణ్‌సింగ్ జన్మదినాన్ని పురస్కరించుకొని భారత ప్రభుత్వం జాతీయ వ్యవసాయ దినోత్సవం ప్రకటించడం జరిగింది. ఈకార్యక్రమం అద్భుతంగా నిర్వహించడానికి కారకులైన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ అభినందనలు తెలిపారు.

## కాపు సంక్షేమ సేన నంద్యాల జిల్లా అధ్యక్షులుగా దంతెల రమణ



**అవుకు, డిసెంబరు 23, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా కాపు సంక్షేమ సేన అధ్యక్షులు దంతెల రమణను నియమించారు. ఈసందర్భంగా ఆయన శనివారం పత్రికా సమావేశం నిర్వహించి ఈఅవకాశం కల్పించిన పెద్దలు మాజీ హోంమంత్రివర్యులు నరసాపూర్ మాజీ పార్లమెంటు సభ్యులు చేగొండి హరిరామ జోగయ్యకు రాష్ట్ర ఉపాధ్యక్షులు మలిసీడి తిరుమలరావు బాబీకి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేగొండి నానీకి, సలహాదారులు రిటైర్డు ఆర్డీఓ కోనేటి చంద్రబాబుకు, యంగ్ అండ్ డైనమిక్ యూత్ లీడర్, సోదరుడు ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన అడ్వకేట్ కోనేటి వెంకటేశ్వర్లుకు జిల్లా పెద్దలు, చింతలపల్లి రామకృష్ణ, కొట్టె చెన్నయ్య, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బలిజల ఆర్థికాభివృద్ధి కోసం కృషిచేస్తామని రాష్ట్ర ప్రభుత్వం కూడ కార్పొరేషన్ ద్వారా యువతకు సబ్సిడీ రుణాలు అందించి బలిజ యువత ఆర్థికాభివృద్ధికి కృషిచేయాలని కోరారు. రిజర్వేషన్ల కోసం కాపు సంక్షేమ సేన అధ్వర్యంలో పోరాడతామని బలిజల సంక్షేమం అభివృద్దే దిశగా ముందుకు సాగుతామని ఆయన తెలిపారు.

## దుర్వేసి గ్రామంలో జాతీయ రైతు దినోత్సవం



**గడివేముల, డిసెంబర్23, ప్రభాతవార్త;** డాక్టర్ చరణ్‌సింగ్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ వ్యవసాయ రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు శనివారం మండలంలోని దుర్వేసి గ్రామంలో ఈ సంవత్సరం వరి పంట సాగుచేశారు. సరాసరి దిగుబడి 35 బస్తాల నుంచి 40 బస్తాలు వచ్చాయి. నంద్యాల జిల్లా వ్యవసాయ అధికారి టి.మోహన్‌రావు, ఏఓ హేమసుందర్‌రెడ్డి గ్రామంలో వరి పంటలో తక్కువ పెట్టుబడితో నాణ్యమైన అధిక దిగుబడి సాధించిన పొలంబడి రైతు వెంకటసుబ్బారెడ్డి, అధిక దిగుబడులు సాధించిన పి.వెంకట్‌రెడ్డి అనే రైతులను గ్రామ రైతుల సమక్షంలో గ్రామసభలో వారిని సన్మానించి, ఆ రైతుకు అభినందనలు తెలియజేశారు. ఇందులో రబీ పంటలో వరిని రెండవ పంటగా వేయవద్దని, ఒకవేళ గొట్టపు బావులు ఉన్నప్పటికీ కూడా ఆరుతడి పంటలు వేసుకోమని, రబీ కాలంలో ఈ పంట నమోదు చేసుకోవాలని, రైతు భరోసా కేంద్రం ద్వారా సరఫరా అయిన ఎరువుల నిల్వలను తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకుడు బండపల్లి రమేష్, రైతులు పాల్గొన్నారు.

## ముస్లీం స్మశాన వాటికల్లో ముళ్ల కంపల తొలగింపు

**గూడూరు,డిసెంబర్ 23, ప్రభాతవార్త :** గూడూరు నగర పంచాయితీలోని ముస్లీం వాటిక స్థలంలో పెరిగిన ముళ్ల కంపల తొలగింపు పనులను మొదలు పెట్టారు. స్థానిక ముస్లీం సోదరులు సశ్మాన వాటికల్లో అడ్డదిడ్డంగా ముళ్లకంపలు పెరిగాయని వీటిని తొలగించాలని కోరారు. ఈ మేరకు శనివారం నగర పంచాయితీ అధికారులు స్పందించి పంచాయితీ కమీషనర్ ప్రసాద్ గౌడ్ ముళ్ల కంపలను తొలగించే పనులు చేపట్టారు. కోరిన వెంటనే అధికారులు స్పందించడంపై స్థానిక ముస్లీం సోదరులు నగర పంచాయితీ అధికారుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## 12వ రోజుకి చేరుకున్న అంగన్‌వాడీల సమ్మె



**కోడుమూరు,డిసెంబర్ 23, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీల వేతనాలను పెంచాలని కోరుతూ కోడుమూరులో నిరవదికంగా చేస్తున్న సమ్మె శనివారం రోజుకి 12వ రోజుకి చేరుకున్నాయి. నేడు జరిగిన సమ్మెకు స్థానిక ఆశావర్కర్ల యూనియన్‌తో పాటు వివోఏ ఐకెపి సంఘం వారు సంఘీబావం తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సమ్మెలో నిరసన కారులు అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిర్విరామంగా చేస్తున్న తమ ఆందోళనపై ఇంత వరకు ప్రభుత్వం స్పందించ లేదన్నారు. ప్రభుత్వ వైఖరి మారే వరకు తమ ఆందోళనను విరమించే ప్రసక్తేలేదని తేల్చి చెప్పారు. పాలక వర్గాల నేతలకు ప్రతి నెల లక్షలాది రూపాయలు జీతాలు తీసుకుంటున్నా తమకు మాత్రం జీతాలు పెంచడం లేదన్నారు. తమ సమస్యలను న్యాయమైన పద్దతిలో పోరాటాలు చేస్తుంటే తమ ఆందోళ్నపై ప్రభుత్వం అక్రమ అరెస్టులకు పాల్పడేందుకు చర్యలు తీసుకునేందుకు పూనుకుంటుందన్నారు. తమ సమస్యలు పరిష్కరించేంత వరకు ఆందోళనను విరమించే ప్రసక్తేలేదని హెచ్చరించారు. ఈ ఆందోళనలో సిఐటియు నాయకులు గఫార్‌మియ్యా,వీరన్న,అంగన్‌వాడీల యూనియన్ నాయకులు శూలమ్మ,విజయభారతి,రజయా,అరుణ,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి జానపద నృత్యాల్లో కేజీబీవీ విద్యార్థుల ప్రతిభ



**చాగలమర్రి,డిసెంబర్23,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చాగలమర్రి కేజీబీవీ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి జానపద నృత్యాల్లో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ సునీత బాయి తెలిపారు.శనివారం పాఠశాల నందు రాష్ట్రస్థాయిలో ఈనెల 22న నిర్వహించిన జానపద నృత్యాలు మరియు పాత్రపోషణ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతి,సర్టిఫికెట్లను ఎస్ఈఆర్‌టీ కోఆర్డినేటర్ హేమారాణి అందించారు.పాత్రపోషణ నందు 9వ తరగతి విద్యార్థులు రమాదేవి,నాగవేణి,హరిత,8వ తరగతి ప్రియాంక మొదటిస్థానంలో నిలిచారన్నారు.అలాగే జానపద నృత్యాల్లో 9వ తరగతి విద్యార్థులు రమ్యబాయి,కీర్తనబాయి,రజిత బాయి,8వ తరగతి విద్యార్థి శివజ్యోతి బాయిలు మొదటిస్థానంలో నిలిచారన్నారు.పాత్రపోషణలో మొదటిస్థానంలో నిలిచిన విద్యార్థులు జనవరి 3వ తేది నుండి 6వ తేది వరకు నిర్వహించే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్‌ను కలిసి సమస్యలను విన్నవించిన నాయకులు



**కౌతాళంరూరల్, డిసెంబర్23, ప్రభాతవార్త;** కౌతాళం మండల ఎరుకుల హక్కుల పరిరక్షణ సమితి మండలాధ్యక్షులు ఎరుకుల నరసింహులు, జిల్లా అధ్యక్షులు ఎరుకల వీరేష్ ఆధ్వర్యంలో ఆదోని డివిజన్ నూతన సబ్‌కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన శివనారాయణశర్మని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఎరుకల హక్కుల పరిరక్షన సమితి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల హనుమేష్ మాట్లాడుతూ ఆదోని సబ్ డివిజన్ అన్ని మండలాల్లో ఆదివాసీ గిరిజన, ఎరుకల కుటుంబాలు చాలా ఉన్నాయన్నారు. ఆదోని డివిజన్‌లో చాలా మంది ఎరుకల కుటుంబాల వారికి జగనన్న ఇంటి స్థలాలు ఇవ్వలేదన్నారు. రెవెన్యూ అధికారులకు ఎన్నిసార్లు అర్జీలు ఇచ్చినా మా ఎరుకల వారిని రెవెన్యూ అధికారులు గుర్తించడం లేదని, మా సమస్యలు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్లుగా ఉన్నాయన్నారు.ప్రరతి సోమవారం రోజున స్పందన కార్యక్రమం నిర్వహిస్తారని, స్పందనలో అర్జీ ఇస్తే మండల తహసీల్దార్, అధికారుల వారికి ఇచ్చినా మా ఎరుకల వారికి న్యాయం జరగడం లేదని సబ్‌కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన సబ్‌కలెక్టర్ మీ ఎరుకుల వారి ప్రతి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎరుకల వీరేష్, ప్రధాన కార్యదర్శి ఎరుకుల హనుమేష్, మండల అధ్యక్షులు ఎరుకల నరసింహులు, మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలి



**హొళగుంద,డిసెంబరు 23,ప్రభాతవార్త :** పార్లమెంట్ భద్రతా వైఫల్యాలను భాధ్యత వహిస్తూ పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు అడిగిన ప్రశ్నలకు కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఎస్‌డిపిఐ ఆలూరు అసెంబ్లీ కార్యదర్శి ఎస్ రహిమాన్,కె అబ్దుల్ రెహమాన్‌లు డిమాండ్ చేశారు. పార్లమెంట్ సభ్యుల బహిష్కరణను ఎస్‌డిపిఐ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ కట్టుదిట్టమైన భద్రతలో జరిగే పార్లమెంట్ సమావేశాలు అపహాస్యం పాలు జరిగే విధంగా పార్లమెంట్‌లో జొరబడి గందరగోళం సృష్టించడం జరిగింది. భద్రతా లోపాలను ప్రశ్నించిన పార్లమెంట్ సభ్యులను సమావేశాల నుండి బహిష్కరించడం చాలా దారుణమన్నారు. ఇందుకు ప్రత్యక్షంగా,పరోక్షంగా కారణమైన వారిని కఠినంగా శిక్షించాల్సింది పోయి దీనిని ప్రశ్నించిన పార్లమెంట్ సభ్యులను బహిష్కరించడం బిజెపి నియంతృత్వ వైఖరిని అవలంభిస్తుందన్నారు. అందుకు విరుద్ధంగా 140కిపైగా పార్లమెంట్ సభ్యులను బహిష్కరించడం చాలా సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎండి షఫీ,కె భాష,ఎం భక్షి తదితరులున్నారు.

## ప్రభుత్వం అంగన్వాడిల న్యాయమైన డిమాండ్స్‌అమలు చేయాలి -సిఐటియు



**పగిడ్యాల, డిశంబరు 23,ప్రభాతవార్త :** ప్రభుత్వం అంగన్వాడిల న్యాయమైన డిమాండ్స్ అమలు చేయా లనీ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కరెడ్డి అన్నా రు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట వివిధరూపాల్లో అందోళన నిరవదిక దీక్షలు చేపట్టినా ప్రభుత్వం స్పందించకపోవడంతో శనివారం తహశీల్దార్ కార్యాలయంనుంచి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్‌యూనియన్ ఆధ్వర్యంలో గ్రామం పురవీధులగుండా ర్యాలీగా వెళ్లి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికివినతిపత్రం సమర్పించారు. ఈ సందంర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కరెడ్డి మాట్లాడుతూ 12రోజులుగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ న్యాయమైన డిమాండ్స్ కోసం అందోళన కార్యక్రమాలు చేపట్టినా ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు సాజిదాబేగం, కుర్షిద్‌బీ,రాములమ్మ మాట్లాడుతూ తాము గొంతెమ్మ కొర్కెలు కోరడంలేదనీ, ఎన్నికలసందర్భంగా సిఎం ఇచ్చిన వాగ్దాలను అమలుచేయమనీ కోరుతున్నామన్నారు. ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలనీ లేనిచో ఆంధోళన కార్యక్రమాలు విరమించబోమనీ ఇంకా ఉధృతం చేస్తామనీ వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ప్రభావతమ్మ, పద్మావతి,నాగమణి,నారాయణమ్మ, స్వర్ణలత, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణ వేడుకలు



**ఉయ్యాలవాడ,డిసెంబర్23,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఇంజేడు గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణ వేడుకలను శనివారం గ్రామ ప్రజలు కన్నులపండువగా నిర్వహించారని ప్రధాన అర్చకులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంజేడు గ్రామంలో వెలసినటువంటి శ్రీ శ్రీనివాసుడు ఎంతో ప్రసిద్ది కలిగిన దేవుడని,మహిమ గలవాడని,ఈ దేవాలయాన్ని శ్రీ కృష్ణదేవరాయులు నిర్మించారని వారన్నారు.ఈ దేవాలయం ఇంజేడు గ్రామంలో ఉండడం చుట్టుపక్కల గ్రామాల వారు చేసుకున్న పుణ్యమని వారన్నారు.శనివారం ముక్కోటి ఏకాదశిని పుస్కరించుకుని శ్రీ వెంకటేశ్వరస్వామి,పద్మావతి అమ్మవార్లకు వివాహం జరిపించడం ఇక్కడి ప్రజల ఆనవాయితీగా చేసుకుంటారన్నారు.మంగళవాయిద్యాలు,వేదమంత్రోచ్చరణల మధ్య శ్రీ వెంకటేశ్వరస్వామిఅమ్మవార్లకు గ్రామ ప్రజలందరు కలిసి వివాహాన్ని జరిపించారు.ఈ వివాహ వేడుకలను చూసేందుకు వేల మంది భక్తులు విచ్చేసి స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన భక్తులందరికి గ్రామ ప్రజలు భోజన సదుపాయం ఏర్పాటు చేశారు.

## ప్రభుత్వాసుపత్రిలో పేషెంట్లకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణి



**ఆళ్లగడ్డ, డిసెంబరు 23, ప్రభాతవార్త:** ఈనెల 25వ తేది క్రీస్తు జన్మదినం క్రిస్మస్ పండుగ సందర్భంగా శనివారం ఆళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రిలోని పెషెంట్లకు వైసీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాస్టర్ ఎద్దుల జోసేఫ్ పండ్లు, బ్రెడ్‌లు పంపిణి చేశారు. అనంతరం ఆయన క్రీస్తు యొక్క మార్గాల గురించి వివరిచారు. ఈకార్యక్రమంలో ఆళ్లగడ్డ తాలూక పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రసిడెంట్ జెఎం సామేల్, పాస్టర్ శేఖర్, తిమోతి, కాలేబు, జోషి తదితరులు పాల్గొన్నారు

## బనగానపల్లెలో వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు



**బనగానపల్లెరూరల్,డిసెంబర్23,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని కొండపేటలో గల శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ముక్కోటి ఏకాదశి వేడుకలను వైభవంగా నిర్వహించారు.ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని శనివారం వేకువజామునే భక్తులు అధిక సంఖ్యలో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి బారులుతీరారు.శ్రీ స్వామివారి దర్శనార్థం వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పాలక మండలి సభ్యులు శుక్రవారం రాత్రి నుంచి ఆలయాన్ని విద్యుద్దీపాలంకరణ చేసి భక్తులకు స్వామివారిని దర్శించుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఇందులో భాగంగానే శ్రీ ఆంజనేయస్వామి భజన బృందం సభ్యులు వేకువజాము నుంచే ఆలయ ప్రాంగణంలో శ్రీ వెంకటేశ్వరస్వామి భక్తిగీతాలను ఆలపిస్తూ భజన చేశారు.ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పాలక మండలి సభ్యులు డాక్టర్ రవికుమార్,నూకల విజయ్‌కుమార్,మారుతి రవి,బింగిమల్ల హనుమంతు,వంకదారి వేణుగోపాల్,జక్కా నాగరాజు,ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గాధంశెట్టి వేణుగోపాల్,అన్నవరం వెంకటరామిరెడ్డిలు సప్తద్వారాలతో కూడిన ఏర్పాట్లతో భక్తులు స్వామివారిని దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేశారు.ఈ మేరకు ఆలయ అర్చకుడు మల్లికార్జున శర్మ ఆధ్వర్యంలో రాత్రి 1గంటకు శ్రీ స్వామివారికి అభిషేకాలు,ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని వివిధ పూలమాలలతో దివ్యలంకరణ భూషితుడిని చేసి వేకువజామున 3.30గంటల నుంచి భక్తులకు సర్వదర్శనం కల్పించారు.దర్శనం చేసుకున్న భక్తులకు మూడు రకాల ప్రసాదాలను వితరణ గావించారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రవ్వలకొండలో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు



**బనగానపల్లెరూరల్,డిసెంబర్23,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణ శివార్లలో గల రవ్వలకొండ పై వెలసిన శ్రీశ్రీశ్రీ చెంచులక్ష్మి సమేత పావన నరసింహస్వామి ఆలయం నందు శనివారం ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగినట్లు ఆలయ వ్యవస్థాపకులు,ఆలయ ప్రధాన అర్చకులు బాలిశెట్టి పావన నరసింహమూర్తి తెలియజేశారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ శనివారం వేకువజాము నుంచే శ్రీ స్వామివారికి అభిషేకాలు,తులసి దళాలతో అర్చనలు,ప్రత్యేక పూజలను నిర్వహించడం జరిగిందన్నారు.అదే విధంగా శ్రీ స్వామివారికి ఉత్తరద్వార దర్శనంలో ఒక విశేషం ఉందని అది ఉత్తరద్వారం నుంచి కాకుండా ఉత్తర మెట్లను ఎక్కించి భక్తులకు దర్శనం కల్పించామన్నారు.ఇందులో భాగంగానే భక్తులు వేకువజాము నుంచి శ్రీ స్వామివారిని దర్శించుకునేందుకు మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారని తెలిపారు.శ్రీస్వామివారి దర్శనార్థం వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బాలిశెట్టి పావన నరసింహమూర్తి ప్రత్యేక ఏర్పాట్లను చేశారు.స్వామివారి దర్శనార్థం వచ్చిన ట్రస్ట్ ట్రెజరర్,దేవాలయ వారసురాలు దండు శ్వేత తదితర భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయడం జరిగిందన్నారు.

## 12వ రోజుకు చేరుకున్న అంగన్‌వాడీల సమ్మె



**ఆదోనిలీగల్, డిసెంబర్23, ప్రభాతవార్త;** వేతనాలు పెంచాలని, ఉద్యోగభద్రత కల్పించాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ చేస్తున్న సమ్మె శనివారానికి 12వ రోజుకు చేరుకుంది. ఆదోని పట్టణంలో చేపట్టిన అంగన్‌వాడీల సమ్మెకు రైతుసంఘం నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అంగనన్‌ఆడీ వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటమ్మ, ప్రాజెక్టు యూనియన్ నాయకులు వరలక్ష్మి, జానకి, రైతుసంఘం జిల్లా అర్యక్షులు కె.వెంకటేశులు, పాండవగల్లు సర్పంచ్ ఉమాదేవి, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు శేఖర , అయ్యప్ప మాట్లాడుతూ అంగన్‌వాడీలకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ ఇవ్వాలని, కనీస వేతనాలు పెంపుదల చేయాలని, ఆరు నెలల నుంచి బకాయిపడ్డ అంగన్‌వాడీ సెంటర్ అద్దెలు, టీఏ బిల్లులు తక్షణమే చెల్లించాలని అంగన్‌వాడీ యూనియన్ మండల నాయకులు, అధ్యక్ష కార్యదర్శులు వసంతలక్ష్మి, రాములమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తల కోసం నాలుగున్నర సంవత్సరాలుగా విజ్ఞాపన పత్రాలు అందజేయడం, శాంతియుత నిరసనలు, ధర్నాలు అనేక రూపాల్లో హక్కుల కోసం పోరాటాలు చేయడం జరిగిందన్నారు. ఆయాల పదోన్నతులు, వయో పరిమితి 50 సంవత్సరాలు పెంపుదల, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించి ప్రమోషన్లు కల్పించడం, మెడికల్ లీవ్‌లు, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని సమస్యలను పరిష్కరించకపోతే రాబోయే కాలంలో తగిన గుణపాఠం చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ కార్యదర్శులు త ఇప్పన్న, గోపాల్, మండల అధ్యక్షులు రామాంజనేయులు, వీరారెడ్డి, ఏఐటీయూసీ పట్టణ నాయకులు టి.వీరేష్, అంగన్‌వాడీ వర్కర్లు పద్మ, రేణుక, సరోజ, సోమక్క, గీత, వీరమ్మ, మీనా కుమారి, రిజ్వానా, శారద, ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి బోయల యువగర్జన రిలే నిరాహార దీక్షకు భారీగా తరలిరండి

:- వాల్మీకి యువసేన రాష్ట్ర నిర్వాహణ అధ్యక్షుడు సూరన్న



**తుగ్గలి,డిసెంబరు 23,ప్రభాతవార్త :** కర్నూలు నగరంలో జనవరి 20వ తేదీన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వాల్మీకి బోయల పట్ల వ్యవహరిస్తున్న తీరునకు వ్యతిరేకంగా ఏపి వాల్మీకి యువసేన ఆధ్వర్యంలో వాల్మీకి బోయల యువగర్జన రిలే నిరాహార దీక్షకు పెద్దఎత్తున వాల్మీకి బోయ సోదరులు తరలిరావాలని వాల్మీకి బోయ యువసేన రాష్ట్ర కార్యనిర్వాహణ అధ్యక్షుడు సూరన్న పిలుపునిచ్చారు. యువసేన రిలే నిరాహార దీక్ష వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని వాల్మీకి బోయలను ఎస్టి రిజర్వేషన్ పునరుద్దరణపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలపై 7రోజుల పాటు కర్నూలు నగరంలోని వాల్మీకి సర్కిల్ ధర్నా చౌక్ నందు రిలే నిరాహార దీక్ష చేపట్టడం జరిగిందన్నారు. జాతి హక్కులకై భావితరాలకు బంగారు బాటలు వేసేందుకు వాల్మీకి యువసేన రాష్ట్ర అధ్యక్షుడు వినోద్ ఈ కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందన్నారు. కావున ఈ కార్యక్రమానికి బోయ వాల్మీకిలందరు పెద్దఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సీనియర్ నాయకులు కుబేర స్వామి,బేతం కృష్ణుడు,తలారి కృష్ణ,ఉపాధ్యక్షుడు శేషు,సహాయ కార్యదర్శి సాయి రామాంజనేయులు,భాస్కర్,శీను,అశోక్ తదితరులున్నారు.

## గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తాం..

:- ఎస్‌బిఐ బ్యాంక్ హామీ మరచిన ఎమ్మెల్యే



**మద్దికెర,డిసెంబరు 23,ప్రభాతవార్త :** బిసివై పార్టీని గెలిపించండి నియోజకవర్గంలో అభివృద్ది ఏమిటో చేసి చూపిస్తామని,ప్రస్తుత ఎమ్మెల్యే మండల కేంద్రంలో ఎస్‌బిఐ బ్యాంకు ఏర్పాటు చేస్తామని మెయిన్ బజార్ నందు హామీ ఇవ్వడం జరిగిందని మండల కేంద్రంలో ఒకే ఒక బ్యాంకు ఉండడంతో ఖాతాదారులు చాలా అవస్థలు పడుతున్నారని బిసివై పత్తికొండ నియోజకవర్గ నేత వెంకటేష్ అన్నారు. శనివారం రెండోరోజు కవిరెడ్డి కాలనీలో గడప గడపకు కార్యక్రమం నిర్వహించి బిసివై పార్టీ మేనిఫెస్టోలో ఉన్నటువంటి హామీల గురించి తెలపడం జరిగింది. మేనిఫెస్టోలో ఉన్న హామీలను ప్రజలు,రైతులకు వివరిస్తూ రాష్ట్రంలోని ప్రతి రైతుకు,పంట రుణాలు పూర్తిగా మాఫీ,కౌలు రైతులకు ప్రత్యేక చట్టం రైతన్న ప్రోత్సాహ నిధి 50మంది రైతులకు ఒక యూనిట్‌గా ఏర్పాటు చేసి ప్రతి గ్రూప్‌కి ఒక ట్రాక్టర్ ముఖ్యమైన వ్యవసాయ పనిముట్లు ఉచితంగా అందచేస్తామన్నారు. హామీ ఇచ్చామంటే అమలుపరిచే భాధ్యత మాదేనన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయ సాధకులు బురుజుల పకీరప్ప,మైనార్టీ నాయకులు సత్తార్‌వలి,చెన్నకేశవులు,ఈశ్వర్, మహేంద్ర,పద్మ,సౌధమిని తదితరులున్నారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు



**పత్తికొండ,డిసెంబర్23,ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు.తెల్లవారుజామున అర్చకులు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు,పూజలు నిర్వహించిన అనంతరం తెల్లవారుజామున 4.30గంటల నుండి భక్తులకు స్వామివారి దర్శనానికి అనుమతి ఇచ్చారు.ముందుగా అర్చకులు స్వామివారికి అభిషేకాలు,పూజలతోపాటు తులసిదళాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ మేరకు భక్తులు వేలాదిగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని కుంకుమార్చన,మహా మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఆలయ కమిటీ నిర్వాహకులు సుమంత్,చిత్రలా చంద్రశేఖర్,శ్రీనివాసులు,పత్తి ప్రసాద్,అడ్వకేట్ సత్యనారాయణలు భక్తుల ఉత్తరద్వార దర్శనానికి అన్ని ఏర్పాట్లు చేశారు.వచ్చిని భక్తాదులకు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## గోంద నామంతో మారు మ్రోగిన ఆలయాలు

**నందికొట్కూరు,డిసెంబర్ 23,ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం, 10.బొల్లవరం ఆలయాలలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తుల గోవింద నామంతో మారుమ్రోగాయి. శనివారం వేకువజామున ఆలయాలలో ప్రత్యేక పూజలు అనంతరం ఉత్తద్వారం తెరియడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఉత్తరద్వారం గుండా ప్రవేశించి స్వామివారిని దర్శించుకొని గోవింద నామం జపిస్తూ దక్షిణ ద్వారా బయటికి వచ్చారు. అలాగే పట్టణంలోని అన్ని ఆలయాలలో ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## భక్త జనసంధోహంతో వేంకటేశ్వరస్వామి దేవాలయం



**శ్రీశైలంప్రాజెక్టు,డిసెంబర్23,ప్రభాతవార్త :** ముక్కోటి ఏకాదశి సంద ర్భంగా శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ సుండిపెంట బస్స్టాండు అవర ణంలో గల శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారంనాడు భక్త జనసంధోహంతో కిటకిటలాడింది.వేకువజామున మూడు గంటల నుండి సుప్రభాత సేవ మొదలుకోని మధ్యాహ్నం రెండు గంటల వరకు భక్తులు వేంకటేశ్వరస్వామివారి దర్శనబాగ్యం కోరకు బారులు తీరారు.ఆలయ పూజారి భరధ్వాజా నాగారాజశర్మ భక్తులకు శాస్త్రోక్తంగా వేదమంత్రాలను పఠించి హరతులు అందించి పూజలు నిర్వహించారు.శ్రీవేంకటేశ్వరస్వామివారిని దర్శించుకున్న భక్తులు తమను చల్లగా చూడు స్వామి అని వేడుకున్నారు.భక్తులందరికి తీర్థప్రసాదాలను అందించారు.

## ఉమ్మిసలీంను కలిసిన గుడిసె కృష్ణమ్మ



**ఆదోని రూరల్,డిసెంబరు 23,ప్రభాతవార్త :** ముస్లిం మైనార్టీ నాయకులు ఉమ్మి సలీంను టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈమె వెంట రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు శ్రీరాములు,మాజీ ఎంపిపి మురళీ,భరత్ కుమార్,వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అటో,ట్యాక్సీవాలలు నిర్ధేశిత చార్జిలనే వసూలు చేయాలి



**శ్రీశైలంప్రాజెక్టు,డిసెంబర్23,ప్రభాతవార్త :** శ్రీశైల మహపుణ్యక్షేత్రంలో ఆటో,ట్యాక్సి వాలల నిర్వహకులు భక్తుల నుండి నిర్ధేశిత చార్జిలను మాత్రమే వసూలు చేయాలని ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి, ఈఓ పెద్దిరాజు,సిఐ దివాకర్‌రెడ్డి, ఎస్.ఐ లక్ష్మణ్‌రావులు తెలిపారు.శనివారంనాడు కార్యలయ భవనంలో ఆటో, ట్యాక్సి నిర్వహకులతో సమావేశం నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఈఓ మాట్లడుతూ డ్రైవర్లు భక్తులతో మర్యాద పూర్వకంగా మెలగాలని పేర్కన్నారు.అదే విధంగా ప్రమదాలు నివారించాలంటే వేగపరి మితిని పాటించాలన్నారు.అదే విధంగా పోలిస్ అదికారులు మాట్లడుతూ స్థానికంగా ఒక్కొక్కరికి లోకల్ లింకు సర్వీస్‌కు రూ.20/-లు,లోకల్ సైటిసింగ్‌కు రూ.100/-లు,శ్రీశైలంప్రాజెక్టు సందర్శనకు రానుపోను రూ.150/-లు,శ్రీశైలం నుండి లింగాలగట్టుకు పోనురాను రూ.120/-లు మా త్రమే వసూలు చేయ లన్నారు.ఆటో రేట్ల పట్టికను తప్పనిసరిగా ప్రదర్శింపజేయలన్నారు. ఈ రేట్ల పట్టికల స్టిక్కర్లను దేవస్థానమే అందజేస్తుందన్నారు.నిబం దనలు పాటించనివారిపై చర్యలు గైకోనబడునని తెలిపారు.

## పలువురు తెలుగుదేశంలో చేరిక



**నందికొట్కూరు,డిసెంబర్ 23,ప్రభాతవార్త:** నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి సమక్షంలో పలువురు తెలుగుదేశం పార్టీలో చేరారు. శనివారం అల్లూరు గ్రామంలో ఆర్.యం.పి.వైద్యులు మీనాక్షిదేవి, నాగేశులు ఆధ్వర్యంలో రూబియా,లక్ష్మి, సుమిత్ర జ్యోతిలతో పాటు పలువురు చేరడంతో మాండ్ర శివానందరెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసేవారికి మంచి గుర్తింపు ఉంటుందని ఆయన తెలిపారు.

## రామళ్లకోట వెంకటేశ్వరస్వామి ఆలయంలో కెఇ శ్యాంబాబు పూజలు



**వెల్దుర్తి,డిసెంబర్23,ప్రభాతవార్త :** మండలంలోని రామళ్లకోట గ్రామంలోని వనంశ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే ముక్కోటి ఏకాదశి పూజలకు గ్రామ తెదేపా నాయకుల ఆహ్వానం మేరకు శనివారం పత్తికొండ నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ కెఇ శ్యాంబాబు జిల్లా,మండల నాయకులతో కలిసి గ్రామానికి చేరుకున్నారు.గ్రామ నాయకులు రామక్రిష్ణఆచారి,కార్యకర్తలు శ్యాంబాబుకు స్వాగతం పలికారు.ఆయన నాయకులు,కార్యకర్తలను పలకరించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.ఆయనకు వేదపండితులు తీర్థప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా తెదేపా నాయకులు బొమ్మన శివశంకర్‌రెడ్డి,మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,రామక్రిష్ణఆచారి,శశి,సుధాకర్‌గౌడ్, రాఘవేంద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్పస్వామి దీపోత్సవ కార్యక్రమం



**బేతంచెర్ల,డిసెంబర్23,ప్రభాతవార్త:** అయ్యప్పస్వామి మాలాదారులు స్థానిక అయ్యప్పస్వామి సన్నిధి నుండి పట్టణ పురవీధుల గుండా దీపోత్స వ కార్యక్రమాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు.వివిధ సాంస్కృతిక కార్యక్రమాల మధ్య అయ్యప్పస్వామి మాలాదారులు స్వామియే శరణం అయ్యప్ప అంటూ దీపోత్స వ కార్యక్రమాన్ని నిర్వహించారు.స్వామివారి సన్నిధి నందు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించడం జరిగింది.ఆయా కార్యక్రమాల్లో జయచంద్ర,సుబ్రహ్మణ్యం,సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముక్కోటి ఏకాదశి పూజలు

### - వెల్దుర్తి,రామళ్లకోట,మదార్‌పురం గ్రామాల్లోని వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో భక్త జనసందోహం...

**వెల్దుర్తి,డిసెంబర్23,ప్రభాతవార్త :** మండలంలోని వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో శనివారం శ్రీ శోభకృత్ నామ సంవత్సర వైకుంఠ ఏకాదశి(ముక్కోటి ఏకాదశి) మహోత్సవాలు అత్యంత వైభవంగా అశేష భక్తజనుల నడుమ నిర్వహించారు.స్వామి,అమ్మవార్ల కళ్యాణాన్ని వేదపండితులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి రామళ్లకోట గ్రామానికి చేరుకోగానే గ్రామసర్పంచ్ నిర్మల,గ్రామ వైకాపా నాయకులు మాధవస్వామి,రాధాక్రిష్ణారెడ్డి,మాజీ ఎంపిటిసి దాదిరెడ్డి క్రిష్టారెడ్డి,ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.వనంశ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో కుటుంబసభ్యులతో కలిసి ఎమ్మెల్యే శ్రీదేవి కలియుగ వైకుంఠ వాసి వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఎమ్మెల్యే క ంగాటి శ్రీదేవి,కంగాటి వాసంతమ్మలకు ఆలయ ప్రాంగణంలోనే వైకాపా నాయకులు పూలమాల వేసి శాలువ,పూలమాలతో సన్మానించారు.వారికి వేదపండితులు తీర్థప్రసాదాలను అందించారు.ఈ కార్యక్రమంలో బూర్గల సర్పంచ్ భువనేశ్వరమ్మ, క్రిష్ణగిరి ఎంపిపి కంగాటి వెంకటరామిరెడ్డి,కంగాటి శివారెడ్డి,కంగాటి వంశీధర్‌రెడ్డి,కంగాటి రాంమోహన్‌రెడ్డి, వైకాపా నాయకులు మాధవస్వామి,రాధాక్రిష్టారెడ్డి,మాజీ ఎంపిటిసి దాదిరెడ్డి క్రిష్టారెడ్డి, రామయ్య,పుల్లగుమ్మి నాగార్జునరెడ్డి,అశోక్‌కుమార్‌రెడ్డి,మాలిక్‌బాష, ఓం మధు,యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.



**-శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సద్గురుసాయినాథ అయ్యప్పస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పూజలు....** వెల్దుర్తి పట్టణ సమీపంలోని జర్నలిస్టు కాలనీలో వెలసిన శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సద్గురుసాయినాథ అయ్యప్పస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పూజలు ఆలయ కమిటీ అధ్యక్షులు బొమ్మన నాగసుదర్శన్‌రెడ్డి ఆధ ్వర్యంలో వేదపండితులు యార్లపాటి శ్రీధర్‌శర్మ అర్చకత్వమున పూజా కార్యక్రమాలు,స్వామి వారి కళ్యాణం జరిపించారు.వేకువ జామున నుంచే భక్తులు ఎక్కువ సంఖ్యలో హాజరై ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు.భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు అల్పాహారం ఏర్పాటుచేశారు.సాయంకాలం పట్టణ పురవీధుల్లో స్వామి వారి ఉత్సవ విగ్రహాలతో గ్రామోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వి.యం.గోపినాథ్ నాయుడు,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

**-మదార్‌పురంలో ముక్కోటి ఏకాదశి పూజలు :** మండలంలోని మదార్‌పురం గ్రామంలోని వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి పూజలు అశేషభక్తజనుల నడుమ వేదపండితులు నిర్వహించారు.స్వామివారి కళ్యాణాన్ని వీక్షించేందుకు బింగిదొడ్డి,కొసనాపల్లి,మంగంపల్లి,కాశాపురం తదితర గ్రామాల నుంచి భక్తులు ఎక్కువ సంఖ్యలో హాజరై వెంకటేశ్వరస్వామిని దరించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

# కోడుమూరులో ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

- **భక్తులతో కిక్కిరిసిన దేవాలయాలు**
- **గోరంట్ల శ్రీ లక్ష్మీమాధ స్వామి సన్నిధిలో కోట్ల సూర్య పూజలు**

**కోడుమూరు,డిసెంబర్ 23, ప్రభాతవార్త :** కోడుమూరు మండలంలో ఆయా గ్రామాలల్లో వెలసిన దేవాలయాలల్లో శనివారం జరిగిన వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు వచ్చే భక్తులతో ఆలయాలు కిక్కరిసి పోయ్యాయి. మండలంలోని గోరంట్ల గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీమాధవ స్వాముల సన్నిధిలో ఉత్తరం ద్వారా ఆలయంలోకి టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు,మాజీ కేంద్ర మంత్రి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి వచ్చి స్వామి వార్లకు ప్రత్యేక పూజలు చేశారు. వైకుంఠ ఏకాదశి వేడుకల సందర్భంగా ఆలయ అర్చకులు ఇక్కడకు వచ్చిన భక్తులకు ఉత్తర ద్వారం ద్వారా లక్ష్మీమాధవుల దర్శనం కల్పించారు. ఆయన వెంట టీడీపీ నాయకులు గోరంట్ల తిరుమల నాయుడులు పాల్గొన్నారు. అదే విధంగా వైకాపా నాయకులు సంధ్య విక్రమ కుమార్ కూడా గోరంట్ల గ్రామానికి వచ్చి శ్రీ స్వామి సన్నిధిలో ప్రత్యేకంగా పూజలు గావించారు. మండలంలోని ఆయా గ్రామాలల్లో వెలసిన దేవాలయ సన్నిధిల్లో ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే మండలంలోని వెంకటగిరి గ్రామంలో వెలసిన శ్రీ గిడ్డాంజనేయ స్వామి సన్నిధిలో కూడా వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను పురస్కరించికొని



ఆలయ సన్నిధికి వచ్చే భక్తులకు ఆలయ కమిటి నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అంతేగాక ఇక్కడకు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

## వైకాపా ప్రభుత్వానికి పతనం తప్పదు..!

**:- జనసేన ఆలూరు నియోజకవర్గ ఇంచార్జ్ తెర్నేకల్ వెంకప్ప**

**:- 12వ రోజుకు చేరుకున్న అంగన్‌వాడీల దీక్షకు నిరసన తెలిపిన జనసేన**



**ఆలూరు,డిసెంబరు 23,ప్రభాతవార్త :** గత 12రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ మహిళలు రోడ్లపై నిరసన తెలుపుతూ మానసిక క్షోభకు గురిచేస్తున్న వైకాపా ప్రభుత్వానికి పతనం తప్పదని జనసేన ఆలూరు నియోజకవర్గ ఇంచార్జ్ తెర్నేకల్ వెంకప్ప హెచ్చరించారు. శనివారం ఆలూరు ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు,హెల్పర్లు తమ సమస్యలు పరిష్కరించాలని ఏపి అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల ్పర్స్ యూనియన్ తాలుక కార్యదర్శి జయశ్రీ ఆద్వర్యంలో 12వ రోజు చేస్తున్న సమ్మెకు మద్దతు తెలుపుతూ జనసేన నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వెంకప్ప మాట్లాడుతూ వైకాపా నాయకులకు జన్మదిన వేడుకల్లో హంగామా చేయడం తెలుసు కానీ పక్కనే 12రోజులుగా అంగన్‌వాడీ అక్క,చెల్లెమ్మలు రోడ్లపైన కూర్చుంటే కనీసం వారి సమస్య వినే ఓపిక కూడా లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 12రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ ఉద్యోగులు న్యాయబద్ధంగా తమ డిమాండ్లను పరిష్కరించాలని చేస్తున్న నిరసనలు ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని మండిపడ్డారు. పాదయాత్రలో భాగంగా నా అక్క,చెల్లెమ్మలు అని ప్రగల్బాలు పలికి సిఎం జగన్ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 2లక్షల మంది అంగన్‌వాడీ ఉద్యోగులు నిరసన చేస్తుంటే కనీసం పట్టించుకోకుండ ఉండడం భాదాకరమన్నారు. కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలన్న డిమాండ్,గ్రాడ్యుటీ,పెన్షన్ డిమాండ్లు అమలు చేయాలని,సుప్రీం కోర్టు ఆదేశాలు సైతం అమలు చేయకపోవడం భాదాకరమన్నారు. 3నెలలు దాటాక జనసేన-తెదేపా ఉమ్మడి ప్రభుత్వంలో అంగన్‌వాడీ డిమాండ్లు తప్పక పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అంగన్‌వాడీ పనులు సచివాలయ ఉద్యోగుల చేత చేయించడం సిగ్గుచేటన్నారు. రేపు మున్సిపాలిటీ వర్కర్లు నిరసన చేస్తే సచివాలయ ఉద్యోగుల ద్వారా డ్రైనేజీ కాలువలు కడిగిస్తారా..అని ఎద్దేవ చేశారు. అంగన్‌వాడీలకు జనసేన నుండి తమ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అంగన్‌వాడీ ఉద్యోగులు న్యాయబద్ధంగా కోరే ప్రతి డిమాండ్‌ను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నారాయణస్వామి, షాకీర్,కృష్ణ,డివైఎఫ్ఐ నాయకులు మైనా, గోవర్ధన్,జనసేన నాయకులు నందు,ఉదయ్,బడేసాబ్,అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల ్పర్స్ యూనియన్ నాయకులు భారతి,బాలరంగమ్మ,లక్ష్మీ, సరస్వతి,సుజాత, పుష్పావతి తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన వైష్ణవ ఆలయాలు

**- ఊరూరా ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు**



**గడివేముల, డిసెంబర్23, ప్రభాతవార్త:** గడివేములలోని చెన్నకేశవస్వామి, మాచర్ల చెన్నకేశవస్వామి, బూజునూరు వెంకటేశ్వరస్వామి, కొరటమద్ది వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో శనివారంనాడు వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆ ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి కావడంతో ఉత్తర ద్వారం దర్శనం ఏర్పాట్లు చేశారు. వైకుంఠ ఏకాదశి పర్వదినం కావడంతో భక్తులు ఉదయం నుంచి పెద్ద ఎత్తున వైష్ణవ ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి కాయా కర్పూరం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనార్థం విచ్చేసిన భక్తులకు పలుచోట్ల అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బూజునూరు వెంకటేశ్వరస్వామి ఆలయంలో భూదేవిశ్రీదేవి సమేత వెంకటేశ్వరస్వామికి గ్రామ సర్పంచ్ రాములమ్మ ఆధ్వర్యంలో పంటా శివకుమార్‌రెడ్డి దంపతులు మాధవరెడ్డి దంపతులు గ్రామ ప్రజలు సమక్షంలో కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. కళ్యాణానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరై కనులారా తిలకించారు. బొల్లవరం కొండపై గల మాచర్ల చెన్నకేశవస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. మాచర్ల చెన్నకేశవస్వామికి ప్రత్యేక పూజలు నిర్వమించి అభిషేకం చేపట్టారు. ఆర్యవైశ్య సోదరుడు సి.వి.రమణయ్య ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## గొర్రెల పెంపకం దారులు గొర్రెల పెంపకం నూతన మెలుకువలు నేర్చుకోవాలి



**కర్నూలు న్యూసిటి, డిసెంబరు 23, ప్రభాతవార్త:** గొర్రెల పెంపకం దారులు గొర్రెల పెంపకంలో నూతన మెలకువలు నేర్చుకోవాలని గొ ర్రెల పెంపకం దారుల ఫెడరేషన్ చైర్మన్ వై నాగేశ్వర్‌రావు యాదవ్ పేర్కొన్నారు. శనివారం గొర్రెల పెంపకం దారుల ఫెడరేషన్ చైర్మన్ అధ్యక్షతన గొ ర్రెలపెంపకం దారుల సహకార సంఘం సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.సమావేశంలో ట్రైనింగ్ సెంటర్ ఏడి డైరెక్టర్లు రంగనాథమయ్య, జయరాముడు, గోకారి, అయ్యన్నయాదవ్, నరసింహులు, నాగరాజు, గొర్రెలపెంపకం దారుల గ్రామస్థాయి యూనియన్ డైరెక్టర్లు, డాక్టర్లు పాల్గొన్నారు. ఈసందర ్భంగా వై నాగేశ్వర్‌యాదవ్ మాట్లాడుతూ గొర్రెల పెంపకం దారుల సమస్యల గురించి ప్రత్యేక యూనియన్ భవనం నిర్మించుకోవడం జరిగిందన్నారు. గొర్రెల పెంపకం దారులు అందరు చాల పేదరికమైన వృత్తిలో నివసిస్తు ఉన్నాం. మటన్ కుటుంబ సభ్యులు తిరిగి ఈ వృత్తిని చేపట్టాలంటే మన పరిస్థితులను అలోచించి ప్రతికుటుంబం భయపడుతుంది. ఇలా భయపడకుండా ప్రతిఒక్కరిని ప్రత్యేక శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసి గొర్రెలపెంపకం దారుల్లో మెలకువలు నేర్పిస్తున్నామన్నారు. సంజామల మండలంలో 100కు పైగా గొర్రెలను, మేకలు కుక్కల భారీన చనిపోవడం జరిగిందన్నారు. వీటన్నింటికి సరైన భీమా కల్పించి ప్రభుత్వం వెంటనే గొర్రెలకాపరులను ఆదుకోవాలి. పెండింగ్ బకాయిలు చెలించి గొ ర్రెలపెంపకం దారులను ఆదుకోవాలన్నారు. ఎన్‌సిడిసి రెండవ విడత నిధులు విడుదల చేయాలని గొర్రెల పెంపకం దారులకు ఉచిత భీమా సౌకర్యం కల్పించాలి. చేనేత గీతా కార్మికుల మాదిరిగా గొర్రెల కాపరులకు ఫించన్ సౌకర్యం కల్పించాలి. నాణ్యమైన మాంసపు ఉత్పత్తులను మా గొర్రెల పెంపకం దారులు అంద జేస్తున్నారు. మటన్ సప్లయిని గొర్రెల పెంపకం దారులకిచ్చి సహకరించాలి, కొత్త సంఘాలను ప్రొత్సహించాలి.ఇంతవరకు ఉన్న సంఘాలు అడిట్ రిపోర్టును పూర్తిచేసుకోవాలి. ఎన్ఎల్ఎం స్కీంను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి, సంఘం ఎన్నికలు జరుపుకోవాలి,ప్రతిసంఘం జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేసుకోవాలన్నారు.పంచాయితీరాజ్ నిధులు వినియోగించి గొర్రెలు అపుకోవడానికి ప్రత్యేక గొర్రెల షెడ్లను ఏర్పాటు చేయాలన్నారు.

## సమాజసేవలో ప్రతిఒక్కరు పాలుపొందాలి



**నంద్యాల క్రైం, డిసెంబరు 23, ప్రభాతవార్త:** సమాజసేవలో ప్రతిఒక్కరు పాలుపొందాలని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం యేసురాజ క్రీస్మస్ మహోత్స వం పురస్కరించుకొని రాజా ఫౌండేషన్ అధ్వర్యంలో క్రాంతినగర్, బొగ్గులైన్ నందు నిరుపేదలకు, వితంతువులకు, వృద్ధులకు, వికలాంగులకు, దుప్పట్లు, చీరెల పంపిణీ, అన్నదాన కార్యక్రమం చేసింది. ప్రభువైన యేసుక్రీస్తు కూడ నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమించుం అనే సందేశం ప్రజలందరికి ఆదర్శమని ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈసందర్భంగా రాజా ఫౌండేషన్ చైర్మన్‌ను అభినందించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పాంషావలి మాట్లాడుతూ నిరుపేద వారికి క్రిస్మస్ సందర్భంగా రక్తదానం, అన్నదానం చేయడం ఎంతోసంతోషాన్ని ఇచ్చిందన్నారు. ప్రభు మార్గంలో ఆయన బాటలో నడవాలని కోరారు. రాజా ఫౌండేషన్ నిర్వాహకులు కిరణ్‌కుమార్, నళిని మాట్లాడుతూ ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి చేతులమీదుగా రక్తదానం చేయడం హర్షిందగ్గ విషయమన్నారు. పండుగలకు,పబ్బాలకే కాక అనేక సందర్భాల్లో, కరోనా సమయంలో అన్నదానం చేయడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో పాస్టర్ దివాకర్, పాస్టర్ ప్రతాప్, పాస్టర్ జాన్‌పాల్, క్రైస్తవ సోదరి, సోదరులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప పడిపూజ కార్యక్రమం



**ఆస్పరి,డిసెంబరు 23,ప్రభాతవార్త :** మండల పరిధిలోని తంగరడోన గ్రామంలో నల్లారెడ్డి స్వామి ఆలయ ఆవరణలో అయ్యప్పస్వామి ఆలయంలో 7వ మండల పడిపూజ కార్యక్రమాన్ని అయ్యప్ప స్వాములు,భక్తులు ఎంతో భక్తిశ్రద్దలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. శనివారం గురుస్వామి గోవిందు స్వామి ఆద్వర్యంలో ఉదయం 7గంటల నుండి 8.30గంటల వరకు అభిషేకం,8.30గంటల నుండి 11.30వరకు గణపతి,సుబ్రమణ్య,అయ్యప్ప హోమాలు,పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. 11.30గంటల నుండి 12.30వరకు అయ్యప్పస్వాములు ఎంతో భక్తిశ్రద్దలతో పడిపూజ,భజన,మహామంగళారతి కార్యక్రమాలు నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు. సాయంత్రం 5గంటలకు స్వామి వారి ఉత్సవ విగ్రహాలను వాహనంలో కూర్చోబెట్టి మేళతాళాలు,డప్పులతో అయ్యప్ప స్వాములు చిందులు వేసుకుంటూ గ్రామ పురవీధుల్లో ఊరేగింపుగా వచ్చి చింతలాముని స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తిరిగి యథాస్థానానికి చేరుకున్నారు. గ్రామమంతా అయ్యప్పస్వామి నామస్మరణతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి,రిటైర్డ్ విఆర్ఓ సీతారామిరెడ్డి,గ్రామపెద్దలు పులికొండ రంగన్న తదితరులున్నారు.

## గోవింద నామ స్మరణంతో శ్రీ తిరుమలేశ్వర స్వామి రథోత్సవం..

**:-రథోత్సవం ముందు పొర్లు దండాలతో భక్తుల మొక్కులు..**



**దొడ్డి(కోసిగి), డిసెంబరు 23, ప్రభాతవార్త :** గోవింద నామ స్మరణంతో భక్తులు జయ జయ ధ్వనులు పలుకుచుండగా శ్రీ తిరుమలేశ్వర స్వామి రథోత్సవం ఘనంగా నిర్వహించారు..శనివారం రాత్రి మండల పరిధిలోని దొడ్డి గ్రామంలో వెలసిన శ్రీ తిరుమలేశ్వర స్వామికి కార్తీక మాసం ముగింపు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి రాత్రి గుడి నుండి సుమారు 50 మీటర్లు వరకు రథంను లాగి ఘనంగా రథోత్సవం నిర్వహించారు. ఈ రథోత్సవంలో ముందుగా రథం కదులుచుండగా భక్తులు పురుషులు తమ అంగీలను విప్పి నేలపై రథం ముందు పొర్లు దండాలు పెడుతూ తమ మొక్కులను తీర్చుకున్నారు.. ఈ సందర్భంగా మంత్రాలయం నియోజకవర్గ ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి తరుపున వైకాపా మండల ఇంచార్జ్ మురళీమోహన్‌రెడ్డి ఈ రథోత్సవానికి ప్రత్యేకంగా హాజరయ్యారు. ఈ రథోత్సవంకు ముందుగా కొండపై ఉన్న తిమ్మప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రమిదలు, కాగడాలు తీసుకుని కొండపై నుండి భక్తితో కిందికి దిగి వచ్చిన అనంతరం ఈ రథోత్సవం ముందుకు సాగింది..రథం కదులుతుండగా రథం ముందు పిల్లలు, పెద్దలు సైతం పొర్లుకుంటూ గోవిందా గోవిదా అంటూ నినాదాలు చేసారు.. రథం ముందు ఇలా పొర్లు దండాలు పెట్టితే తమకు ఏలాంటి రోగాలు రావని, ముఖ్యంగా జీవితంలో ఎంతో ఎత్తుకు ఎదుగేందుకు అవకాశం ఉందని భక్తులు తెలిపారు.. అంతేకాక రథం లాగుతుండగా ప్రతి ఒక్కరు బొరుగులను రథంపైకి విసిరి తమ భక్తిని చాటుకున్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దొడ్డి నరసన్న, ఎంపీపీ లవకుశ ఈరన్న, అర్లబండ సొసైటి అధ్యక్షులు నాడుగేని నరసింహులు, మఠం మహంతేష్‌స్వామి, దళవాయి మంగమ్మ, నాడిగేని నాగరాజు, మల్లికార్జున గౌడ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదోని అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి



**ఆదోని రూరల్,డిసెంబరు 23,ప్రభాతవార్త**

ఆదోని పట్టణ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలకంఠప్ప సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మను కోరారు. శనివారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తగా విధుల్లో చేరిన సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా,పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా నీలకంఠప్ప మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పట్టణ ప్రజలు ఎదురుచూస్తున్నటువంటి బైపాస్ రోడ్డు పనులు ఎన్నికల లోపు మొదలు పెట్టాలని కోరారు. ఇందుకు సబ్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యనిర్వాహణ అధ్యక్షులు దిలీప్‌దోకా,రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మారుతిరావు,కార్యదర్శి సాయినాథ్,ఆదోని యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దేవిశెట్టి వీరేష్,ఎస్‌టి సెల్ అధ్యక్షులు సుంకన్న, రామన్న యాదవ్, రాము పాల్గొన్నారు.

## యువగళం వైరస్‌తో కొట్టుమిట్టాడుతూ సిఐడిని ఆశ్రయించిన సిఎం



**కర్నూలు న్యూసిటి, డిసెంబరు 23, ప్రభాత వార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం విజయవంతమై ముగింపు సభ విజయనగరంలో విజయవంతం చేసి సరికొత్త రికార్డు సృష్టించారని జిల్లా పార్లమెంటు టిడిపి అధ్యక్షులు బిటి నాయుడు పేర్కొన్నారు. ఇప్పటికే ఓటమి భయం పట్టుకున్న సిఎం జగన్‌కు యువగళం వైరస్ సోకిందని ఈవైరస్ నుండి బయట పడేందుకు సిఐడిని ఆశ్రయించారని నారా లోకేష్‌ను ఇబ్బందులకు గురిచేసి బయట తిరగకుండా ప్రజలకు దూరం చేసేందుకు సిఐడిని అడ్డంపెట్టుకొని అరెస్టు చేయించేందుకు కుట్రలు చేస్తున్నారని ఆ కుట్రలు ఏమాత్రం సాగబోవని బిటి నాయుడు పేర్కొన్నారు. ఈసందర్భంగా శనివారం పత్రికల వారితో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి అధికారంలోకి రావడానికి తొక్కని అడ్డదారులన్ని తొక్కుతున్నారని చివరకు ఎన్నికల కమిషనర్ వారిని కూడ తప్పుదారి పట్టించారన్నారు. టిడిపి, జనసేన పార్టీలకు ప్రజల నుండి వస్తున్న అదరణ చూసి జీర్ణించుకోలేక చంద్రబాబును, నారా లోకేష్‌ను ప్రజల్లోకి వెల్లకుండా చేయాలన్న దురుద్దేశ్యంతో లేనిపోని కేసులు అంటగడుతూ కోర్టుల ద్వారా అడ్డుకునే ప్రయత్నం చేస్తు రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనిచేసి అబాసుపాలయ్యారన్నారు. జగన్‌రెడ్డి రాష్ట్రంలోని వ్యవస్థన్ని నిర్వీర్యం చేశారని, రా ష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చారని ప్రజాసమస్యలను పూర్తిగా విస్మరించి తన మాఫియాను వెనుకేసుకొచ్చి కోట్లాది రూపాయలు ప్రజాధనాన్ని తన పబ్లిసిటికి ఖర్చుచేసి, దుర్వినియోగం చేసి ప్రజాకంఠకులుగా మారారని పేర్కొన్నారు. రానున్న సా ర్వత్రిక ఎన్నికల్లో టిడిపికి అఖండ మెజార్టీ కట్టబె ట్టి చంద్రబాబును ముఖ్యమంత్రి స్థానంపై కూర్చోబెట్టెందుకుప్రజలు సిద్ధమయ్యారని తెలిపారు.

## చికిత్స పొందుతూ మధు ఆస్పత్రిలో మహిళ మృతి

**- డాక్టర్‌లే కారణమంటున్న బాధితులు**

**- మా పొరపాట్లు ఏమీ లేవంటున్న ఆస్పత్రి అధినేత డాక్టర్ మనోజ్‌కుమార్‌రెడ్డి**





**ఆదోనిలీగల్, డిసెంబర్23, ప్రభాతవార్త;** ఆదోనిలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రి (మధు ఆస్పత్రి)లో చికిత్స పొందుతూ శనివారంఓ మహిళ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఈ సందర్భంగా మృతురాలు బంధువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని అరుణ్‌జ్యోతినగర్‌కు చెందిన కదిరికోట దానమ్మ(48) ఈనెల 16వ తేదీన గర్బసంచి వ్యాధితో బాధపడుతూ స్థానిక మధు ఆస్పత్రిలో చేరింది. 17వ తేదీన గర్బసంచిని తీసేందుకు ఆపరేషన్ చేశారన్నారు. దానమ్మ ఆస్పత్రిలోనే కోలుకుంటూ శనివారం ఉదయం మృతిచెందింది. మృతురాలు బంధువులతో డాక్టర్ రూ.50 వేలకు ప్యాకేజీ కుదిరించుకున్నట్లు బాధితా బంధువులు తెలిపారు. దానమ్మ మృతి పట్ల ఆస్పత్రి ముందు బంధువుల రోదనలు, ధర్నాలు పలువురి హృదయాలను కదిలించాయి. మృతురాలికి ఇద్దరు మగ పిల్లలు, ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు.

**- డాక్టర్ మనోజ్‌కుమార్‌రెడ్డి వివరణ**

ఆస్పత్రిలో మేముండేది ప్రాణాలు కాపాడడానికి అని, తీసేందుకు కాదన్నారు. దానమ్మకు ఆపరేషన్ బాగానే జరిగిందని, కానీ అనుకూలంగా గుండె పరిస్థితి, బ్రెయిన్ పరిస్థితులు సరిగా లేకపోవడం జరిగిందన్నారు. మేము నెలలో 200-250 వివిధ రకాల ఆపరేషన్లు చేస్తామని, ఇలంటివి అరుదు అని చెప్పారు. మా ఆస్పత్రి డాక్టర్ల తప్పేమిలేదని చేతులెత్తేశారు.